

2లో..

హుజురాబాద్ ఎమ్మెల్యే

## కౌశిక్‌రెడ్డి అరెస్టు

బిఆర్ఎస్ నేతల మండిపాటు.. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్..

సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత..




# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22, జూన్ 2025 | 16 పేజీలు




## ఎందరో జీవితాలను నాశనం చేసిన ప్రభాకర్‌రావుకు..

# రాచమర్యాదలేంది?



**కేసీఆర్,కేటీఆర్‌లను ఎందుకు విచారించడం లేదు?**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త : గత ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆ పని చేయడం లేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. “ఒకవేళ సీబీఐ నేరుగా విచారణ జరిపే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం.

ప్రభాకర్‌రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా? ఆయనతోపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్ సహ దోషులందరినీ గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం.”అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోన్ ట్యాపింగ్ పై మొట్టమొదట మాట్లాడిందే నేను. హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీనివెనుక ఎవరున్నారో ప్రజలందరికీ

2లో..



2లో..

## హుజురాబాద్ డివిజన్‌లో రెవెన్యూ సదస్సులు..

# సక్సెస్



**రెవెన్యూ సదస్సుల్లో... పోటెత్తిన దరఖాస్తుల సంఖ్య.. 12,388**

**ఐదు మండలాల్లో భూ విస్తీర్ణం ఒక లక్ష 67వేల 544 ఎకరాలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: నాటి పూర్వపు మొగల్ చక్రవర్తుల పాలన నుండి భూములకు ఒక నిర్దిష్టమైన చట్టం ఉండేది. ఆ తదుపరి సాలర్‌జంగ్ కాలం నుండి భూ పుట్టుక రికార్డు (సేత్వార్) మొదలైంది. మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో 1932 సంవత్సరంలో మొట్టమొదటి భూ సర్వే జరిగిన నాటి నుండి ఈ రోజు వరకు పాలక ప్రభుత్వాలు తిరిగి భూ రిసర్వే నిర్వహించలేకపోయారు. అప్పడే టిఫెన్ (నక్ష) వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములుగా గుర్తించి, రికార్డులలో నమోదు చేసి, ఆనాటి నుండి రికార్డులు ఉన్నవాటినే



2లో..

## అశ్రు నయనాల మధ్య

# గాజర్ల రవి అంత్యక్రియలు

**భారీగా తరలివచ్చిన జనం.. హాజరైన మానవ హక్కుల సంఘం నేతలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన గ్రామాన్ని వదిలిపెట్టి అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం పోరుబాటలో ఒకే కుటుంబంలోని నలుగురిలో ముగ్గురు అన్నదమ్ములు తుపాకి చేతపట్టి 40 సంవత్సరాల పాటు విప్లవోద్యమంలో పోరు సలిపిన గాజర్ల సారయ్య అలియాస్ అజాద్, 15ఏళ్ల క్రితమే ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, ఆయన తోడబుట్టిన మరో సోదరుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఈ నెల 18వ తేదిన ఎవోబి (ఆంధ్ర ఒరిస్సా బార్డర్) దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గాజర్ల రవితో పాటు మరో ముఖ్య నేతలు ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నానికి చెందిన అరుణ అలియాస్ వెంకట లక్ష్మి, చత్తీస్‌ఘడ్‌కు చెందిన మరో నేత అంజు ముగ్గురు మృత్యువాత పడడంతో రెండు రోజుల పాటు అక్కడి పోలీస్ యంత్రాంగం ఆ ముగ్గురు

# ఎందరో జీవితాలను నాశనం చేసిన ప్రభాకర్‌రావుకు రాచమర్యాదలేంది

(మొదటి పేజీ తరువాయి..)

ఎందరో జీవితాలను నాశనం చేసిన ప్రభాకర్ రావుకు రాచమర్యాదలేంది

తెలుసు. సిరిసిల్లనే ఎందుకు కేంద్రంగా ఎంచుకున్నారో కూడా అందరికీ తెలుసు. ప్రభాకర్ రావు అనేక మంది జీవితాలను నాశనం చేసిండు. అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు.నాతో సహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన వ్యక్తి ప్రభాకర్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయిండు. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు బీజేపీతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఫోన్లు మాత్రమే కాదు... చివరకి జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. అందుకే ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఎందుకంటే గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణకు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చినంక ఆ పని ఎందుకు చేయడం లేదు?పెద్దాయన (కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసీబీ రాధాకిషన్ రావు స్వయంగా వాంగ్మూలమిచ్చిన తరువాత కూడా కేసీఆర్ కు ఎందుకు నోటీసులివ్వడం లేదు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తేలినా కేటీఆర్ కు ఎందుకు నోటీసులిచ్చి విచారించడం లేదు? మాకు నోటీసులిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం... కేసీఆర్ విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమేంది?.నాపై కేసీఆర్ 109 కేసులు పెట్టారు.మా ఫోన్లను వింటూ బిజెపి పార్టీ కార్యకర్తలతో, కుటుంబ సభ్యులతో సొంత విషయాలు మాట్లాడుకుంటే ట్యాప్ చేసి రాచిరంపాన పెట్టి ఉసురుపోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు. అట్లాంటి వ్యక్తి కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకుని గడ్డాలు పెంచుకుని సిన్సియర్ వ్యక్తిలా మాట్లాడుతుంటే ఎవరూ నమ్మరు. ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేయడం ప్రభుత్వం మానుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే సీఎంవోలో అడ్డా వేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తూ అందరి జీవితాలను నాశనం చేసిన వ్యక్తి అమాయకుడిలా నటిస్తుంటే నమ్మేదెవరు?. ఇంటికొచ్చి రాత్రిపూట నైట్ డ్రెస్ వేసుకునే వచ్చేదాక ఏమీ మాట్లాడని పోలీసులు... ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు నైట్ డ్రెస్ మీద నన్ను గుంజుకుపోయి తెల్లవార్లు 6 జిల్లాలు తిప్పుతూ అరెస్ట్ చేశారు. ప్రభాకర్ రావు నా దగ్గరున్న పోలీసులతో మాట్లాడిన ఫోన్ సంభాషణను నేను స్వయంగా విన్నాను. కేసీఆర్ పాలనలో మీడియాసహా ఎవరూ ఫోన్ మాట్లాడాలంటేనే భయం. భార్యతో, కొడుకుతో మాట్లాడాలన్నా వాట్సప్, ఫేస్ టైం, సిగ్నల్ కాల్స్ ద్వారా మాట్లాడుకునే దుస్థితిలో ఉన్నది నిజం కాదా? ఇగ కేసీఆర్ సంగతి చెప్పనక్కర్లేదు. అనుమానం పుట్టినంకే కేసీఆర్ పుట్టారు... అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన తరువాత కూడా కేసీఆర్ కు ఎందుకు నోటీసు ఇవ్వడం లేదు? ప్రభాకర్ రావుకు ఎందుకు రాచమర్యాదలు చేస్తున్నారు. విచారణ పేరుతో షో చేస్తూనే...లోలోపల వీళ్లను కాంగ్రెస్ కాపాడుతోందనీఅర్థమవుతోంది.ప్రభాకర్ రావు అమెరికా నుండి వచ్చే సమయంలోనే కేటీఆర్ అమెరికా వెళ్లింది నిజం కాదా? ఆయన యూఎస్ వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి విచారణకు హాజరవుతున్న మాట వాస్తవం కాదా? అక్కడ వాళ్లిద్దరు ఏం మాట్లాడుకున్నారో బయటపెట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.. బీఆర్ఎస్ తో బీజేపీ ఒప్పందమన్నది తప్పుడు ప్రచారం. అసలు బీఆర్ఎస్ ను గద్దె దించింది బీజేపీ పార్టీయే. ఆనాడు అసలు కాంగ్రెస్ యాడ ఉంది? కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపించే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం. ప్రభాకర్ రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా? ఆయనతోపాటు కేసీఆర్, కేటీఆర్ సహా దోషులందరినీ గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం. ఫోన్ ట్యాపింగ్ పై సిట్ నుండి ఫోన్ కాల్ వచ్చిన మాట నిజం. విచారణకు సహకరిస్తానని చెప్పాను,వాళ్లే నా దగ్గరకు వస్తామన్నారు.. ఈ విషయంలో చట్టప్రకారం నడుచుకుంటా అని బండి సంజయ్ తెలిపారు....

# హుజురాబాద్ డివిజన్‌లో రెవెన్యూ అధికారుల సదస్సులు సక్సెస్..

తిరగరాస్తూ, ప్రభుత్వాలు మనుగడ సాగించాయేతప్ప.. ఇప్పటి వరకు రెండోవ సారి తెలంగాణ రాష్ట్రంలో భూ సర్వే జరగలేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం 2014లో ఆవిర్భావించిన తర్వాత అప్పటి ప్రభుత్వం ధరణి పేరుతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో వెబ్‌సెట్ తీసుకువచ్చినప్పుడు అందులో కూడా చిన్న చిన్న అనేకమైన సమస్యలు చోటుచేసుకోవడంతో, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పెట్టిన దరఖాస్తులు లక్షల్లో పేరుకుపోయాయి. ఆ భూ సమస్యను 2023 చివరలో సాధారణ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం ధరణీ స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి, రైతాంగానికి భూముల హద్దులపై సమగ్ర భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయం విధితమే. ఇప్పుడు భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చి, కొన్ని ప్రాంతాలలో పైలేట్ ప్రాజెక్టుగా అమలు చేసి, ఇప్పుడు జూన్ 2వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం గ్రామాగ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి వారికి ఉన్న సమస్యలను నేరుగా దరఖాస్తులు తీసుకునే అవకాశం కల్పించింది. దీనితో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, తహసిల్దార్ కె కనకయ్య, జమ్మికుంట తహసిల్దార్ వెంకట రెడ్డి, వీణవంక తహసిల్దార్ ఏ రజిత, ఇల్లందకుంట తహసిల్దార్ రాణి , కమలాపూర్ తహసిల్దార్ యం సురేష్‌ల ఆధ్వర్యంలో 18 రోజుల పాటు రెవెన్యు యంత్రాంగం ఐదు మండలాల పరిధిలో రెవెన్యూ సదస్సులు శాస్త్రీయ కోణంలో పకడ్బందిగా, ఆర్బివో రమేష్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించడంతో హుజురాబాద్ మండలంలో 2789 దరఖాస్తులు, జమ్మికుంట మండలంలో 3066 దరఖాస్తులు, వీణవంక మండలంలో 2511 దరఖాస్తులు, ఇల్లందకుంట మండలంలో 859 దరఖాస్తులు, కమలాపూర్ మండలంలో 3167 దరఖాస్తులు రైతుల నుండి ఎమ్మార్వోలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, రికార్డు అసిస్టెంట్‌లు, దరఖాస్తులు తీసుకుని, సులిశితంగా పరశీలిస్తూ, రైతులకు దరఖాస్తులు స్వీకరించినట్లుగా 12వేల388 మందికి రషీద్‌లు ఇచ్చారు. ఇది ఇలా ఉండగా, ఏ రోజుఆరోజు రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ సిబ్బంది కంప్యూటర్‌లలో నమోదు చేసారు. 5మండలాల పరిధిలో అత్యధికంగా గ్రామాలలోని ప్రభుత్వ భూములైన పరంపోగు, శిఖం భూములు సాగు చేసుకుంటున్న రైతులు వాటిని పట్టాభూములుగా మార్చాలంటూ రెవెన్యూ సదస్సులో అధిక సంఖ్యలో దరఖాస్తులు తీసుకువచ్చారు. అలాంటి వాటిని ప్రభుత్వ ఆధేశాలు లేకపోవడంతో, రెవెన్యూ అధికారులు స్వీకరించలేదు. వచ్చిన వేలాది దరఖాస్తులలో ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఉండడంతో కొన్ని దరఖాస్తులను అధికారులు స్వీకరించలేదు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు ప్రకారంగా 1958కి ముందు లావనీ పట్టాలు పొందిన రైతులు ఆ భూములను ప్రభుత్వం వారికి పట్టాచేయవల్సిన ఆవశ్యకత ఉంది. ప్రభుత్వ భూభారతి నిబంధనలకు లోబడి గ్రామాలలో అన్ని వర్గాల ప్రజల నుండి చిన్న చితక ఏ చిన్న సమస్య ఉన్న దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించడం జరిగిందని తహసిల్దార్ కనకయ్య, వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు. రైతుల నుండి తీసుకున్న దరఖాస్తుల్లో భూములు రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్‌ల ఆధారంగా, తల్లిదండ్రుల నుండి రావల్సిన విరాసత్ ఆధారంగా, సాదాబైనామా ఆధారంగా, సర్వే నెంబర్‌లో జరిగిన పొరపాటులో ఆధారంగా ప్రభుత్వ రెవెన్యూ భూభారతి చట్టం లోబడి దరఖాస్తులు స్వీకరించినట్లు హుజురాబాద్ తహసిల్దార్ కనకయ్య వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలా తహసిల్దార్లు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ సదస్సులను సక్సెస్ చేయడంతో అన్ని వర్గాల ప్రజలు రెవెన్యూ శాఖ అధికారులను అభినందిస్తున్నారు. దీనికి తోడు డివిజన్ పరిధిలోని ఆర్డీవో రమేష్ బాబు, పోలీస్ డివిజనల్ అధికారి మాదవి ఆధేశాల మేరకు అన్ని మండలాల పరిధిలో రెవెన్యూ సదస్సుల్లో పోలీసుల ప్రహారీ నడుమ ప్రశాంతంగా జరగడం హర్షణీయం.

### ఐదు మండలాల పరిధిలో భూముల వివరాలు ఇవే..

హుజురాబాద్ మండల పరిధిలో 33వేల 9వందల 47ఎకరాల భూ విస్తీర్ణం ఉండగా, జమ్మికుంట మండలంలో 32వేల 182 ఎకరాల భూ విస్తీర్ణం ఉంది. వీణవంక మండలంలో 34వేల 208 ఎకరాలు కాగా, ఇల్లందకుంట మండల పరిదిలో 23వేల 839 ఎకరాలు, కమలాపూర్ మండల పరిధిలో 43వేల 368 ఎకరాల విస్తీర్ణం ఉండగా, మొత్తం హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో 1లక్ష 67వేల 544 ఎకరాల పరిధిలో ఐదు మండలాల తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, రెవెన్యూ సిబ్బంది రేయింబవళ్లు కష్టపడితే గానీ 12388 దరఖాస్తులను ఈ లక్ష 67వేల పై చిలుక ఎకరాలను పరిశీలించి, రైతుల సమస్యలను రానున్న 56రోజులలో పరిష్కరించవల్సి ఉంది. వచ్చిన దరఖాస్తులపై రెవెన్యూ శాఖ అధికారులను ప్రభాతవార్త ప్రశ్నించగా.. వచ్చిన దరఖాస్తులను శాస్త్రీయంగా, ధర్మబద్ధంగా మొఖామీదికి వెళ్లి పరిశీలించి, దరఖాస్తుదారులకు న్యాయం చేయాలంటే 56రోజుల సమయం సరిపోవడం కష్టసాధ్యమైనదని ప్రభుత్వం రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ తరుణంలో రెవెన్యూ శాఖకు మరింత సమయం ఇస్తేనే దరఖాస్తు దారులకు న్యాయం చేసిన వారమవుతామని రెవెన్యూ అధికారులు వాపోతున్నారు.

### అత్యధికంగా సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి..

గ్రామాలలో 18రోజుల పాటు రెవెన్యూ యంత్రాంగం నిర్వహించిన భూభారతి రైతు సదస్సుల్లో ఎక్కువ శాతం రైతుల నుండి సాదాబైనామా కాగితాలు భూ చట్టబద్ధత కల్పించాలంటూ సదస్సుల్లో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వంలో కొంత కాలం క్రితమే సాదాబైనామా కాగితాలు మోటేషన్ చేయకండి.. నిలిపివేయండి అలాంటి భూములు సైతం తహసిల్దార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వం అప్పటికే నిలిపివేసింది. ఇప్పుడు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఎక్కువ శాతం సాదాబైనామా కాగితాలు రావడం, ముందు స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో ప్రభుత్వం రైతాంగం విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, నిలిపివేసిన ప్రక్రియను వీటిని అమోదించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆధేశాలు ఇవ్వవల్సి ఉంది. ప్రభుత్వ ఆధేశాల కోసం రెవెన్యూ యంత్రాంగం కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 15వ తేది లోపు రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని ముందే ఆధేశాలు జారీ చేసింది. రైతుల నుండి ఆశించిన దాని కంటే ఎక్కువ దరఖాస్తులు సదస్సుల్లో రావడంతో రెవెన్యూ యంత్రాంగం మల్లగుల్లాలు పడుతుంది. మరింత సమయం ప్రభుత్వం ఇస్తేగానీ, భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమనం అవుతుంది. అసలే రెవెన్యూ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉన్నట్లు తెలుస్తుంది.

# అశ్రు నయనాల మధ్య.. గాజర్ల రవి అంత్యక్రియలు..

(మొదటి పేజీ తరువాయి..)

నేతలపై ఉన్న కేసులు, పూర్వపరాలు శోధించిన అనంతరం గురువారం రాత్రి రాజమండ్రి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి గాజర్ల రవి కుటుంబీకులకు ఆయన మృతదేహాన్ని అప్పగించారు. శుక్రవారం ఉదయానికల్ల జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం వెలిశాల గ్రామానికి మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రవి మృతదేహం రావడంతో, అప్పటికే గ్రామానికి చేరుకున్న వేలాది మంది జనం మృతి చెందిన నేతకు ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యానారయణ రావు, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్‌కుమార్, విరసం నేత పాణి, అరుణోదయ కళామండలి అధ్యక్షురాలు విమలక్క, ప్రజా సంఘాల నేత గాదె ఈన్నయ్య, మావోయిస్టు మాజీ నేత అమర్, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, దళిత సంఘాల నేత మొలంగూరి ప్రభాకర్ హాజరై నివాళులు అర్పించి, పాడే మోసారు. మానవహక్కుల సంఘం సభ్యులు, ప్రజాసంఘాల నేతలు వేలాది మంది అమరుడైన మావోయిస్టు నేత గణేష్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. మధ్యాహ్నాం రెండు గంటలకు ప్రారంభమైన అంతిమయాత్ర సాయంత్రం 6గంటలకు ముగిసింది. మృతి చెందిన మావోయిస్టు నేత సొదరుడు గాజర్ల అశోక్ అలియాస్ అయితు 35ఏళ్ల పాటు దండకారణ్యంలో మావోయిస్టులో పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి అనారోగ్య కారణాల వల్ల రెండు సంవత్సరాల క్రితం లొంగిపోయిన అశోక్ దగ్గర ఉండి అన్న గణేష్ అంతిమ దహన సంస్కారాలు నిర్వహించారు. అనేక సూదూర ప్రాంతాల నుండి గాజర్ల కుటుంబానికి సంబంధం ఉన్న పలు రాజకీయ పార్టీల నేతలు తరలివచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కగార్ ఆపరేషన్ నీడలో ఎన్‌కౌంటర్‌ల పేరిట ఉద్యమ నేతలను కాల్చి చంపుతున్నారంటూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. 40 సంవత్సరాల క్రితమే గ్రామాలలో భూ స్వాములు, పెత్తందారులు, దొరలు వారి అరచకాలను భరించలేకనే భూమి, భుక్తి, అణగారిన ప్రజల విముక్తి కోసం అడవి పట్టిపోయిన బిడ్డలు ఒక్కొక్కరుగా శవాలై పుట్టి పెరిగిన ఊర్లకు తరలివస్తుండడంతో వెలిశాల గ్రామ ప్రజలు కన్నీంటి పర్యాంతమయ్యారు.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఎప్పుడు గత ఆరుమాసాలుగా అరోపణలు, ప్రత్యోరపణలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం రాష్ట్ర రాజకీయాలలో అనావాయితీగా మారిపోయింది. శనివారం ఉదయం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిని హన్మకొండ జిల్లా సుబేదారి పోలీసులు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకోవడంతో రాష్ట్ర రాజకీయాలలో సంచలనాత్మక పరిస్థితులు చోటుచేసుకుంది. హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం గూండెడు గ్రామంలోని ఒక ప్రైవేట్ వ్యాపారిని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గతంలో బెదిరించాడన్న సంఘటనపై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, మూడు మాసాల తర్వాత సుబేదారి పోలీసులు ఎయిర్‌పోర్టులో అరెస్టు చేసి, సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడంతో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నేతలు వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట సింగిల్‌విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక శ్రీనివాస్, చెల్పూర్ మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డిలు ఎమ్మెల్యే అరెస్టును తీవ్రంగా ఖండించారు. హైద్రాబాద్ ఎయిర్‌పోర్టు నుండి పోలీసులు బయటకు తీసుకువస్తున్న తరుణంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు తన ప్రయాణాన్ని అడ్డుకోని, అరెస్టు చేయడం రాజకీయ కుట్ర అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధేశాల మేరకు తనను పోలీసులు అరెస్టు చేసారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా కమలాపూర్ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాగరాజులు బీనామాలుగా ఉంటూ, ప్రైవేట్ వ్యక్తులతో కొట్లాది రూపాయల ఖనిజ సంపదను కొల్లగోడుతున్నారని, అది ప్రజల సొమ్మని తాను నిలదీసినందుకు తనపై రాజకీయ కక్ష పెంచుకుని, తప్పుడు కేసులు తనపై పెట్టించారని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన, ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తేలేదని ప్రజల కోసం, ధర్మం కోసం పొరాడుతానని కౌశిక్‌రెడ్డి తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 308 (2), 308 (4), 352 సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసినట్లు సమాచారం.

### కేటిఆర్.. హరీష్‌రావుల మండిపాటు..

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఆవినీతిని, అక్రమాలను కాంట్రాక్టర్‌ల నుండి అక్రమంగా వసూలు చేస్తు మాట్లాడినందుకు ఒక పథకం ప్రకారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ, బిఆర్ఎస్ నేతలను అరెస్టు చేస్తున్నారని అందులో భాగంగానే కౌశిక్‌రెడ్డిని ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయడాన్ని కేటిఆర్ఎస్, హరీష్‌రావులు తీవ్రంగా ఖండించారు. కేసులకు భయపడబోమని, అరెస్టులకు అంతకన్న భయపడమని, చట్టానికి తలవంచి, చట్ట పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని కేటిఆర్, హరీష్‌రావులు తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేను అరెస్టు చేయడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలు, ఎదురుదాడులతో రాష్ట్ర రాజకీయాలలో ఒక్కసారిగా ఉత్కంఠ వాతవారణం నెలకొంది.

### సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత..

హైద్రాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేసిన హన్మకొండ సుబేదారి పోలీసులు సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన పోలీసులు అపనపటికే హుజురాబాద్ నియోజకవర్గలోని ఐదు మండలాల మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ విండోల అధ్యక్షులు వందల సంఖ్యలో ద్వితీయశ్రేణి నాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలపై కక్ష సాదింపు చర్యలకు ఏర్పడుతున్నదని తీవ్రంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. క్వారీ బినామి యజమాని మనోజ్‌రెడ్డి అరచకాలను ప్రశ్నించేందుకు తప్పుడు కేసులు పెట్టారని మాజీ జెడ్పిటిసి పుల్ల నవీన్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారయణ, పొడేటి రామస్వామి, ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తక్కల్లపల్లి సత్యనారయణరావు, ఎర్రం ఇంద్రాసేనారెడ్డి, లక్ష్మణ్‌రావులతో పాటు వందలాది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలఅయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ,పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బం గా ఎస్పీ మాట్లాడుతూ.... యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా, ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన



జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రఘు చందర్,రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , శ్రీధర్, రామ్ నరసింహా రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్, కరుణాకర్, రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో అత్తపై అల్లుడు దాడి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ గ్రామానికి చెందిన కల్లెడ కమల 65 సంవత్సరాలు ఒంటరిగా నివసిస్తుంది ఆమె చెల్లెలి కూతురు సువర్ణకు అల్లుడు హరీష్ కు గొడవలు ఉన్నాయి ఈ కారణంగా సువర్ణ కాపురానికి వెళ్లడం లేదు ఇందుకు కారణం అతని పెద్ద అత్త అని భావించి కక్షతో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై ఆమె అల్లుడు హరీష్ మద్యం సేవించి కత్తితో దాడి చేశాడు ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన తీవ్ర గాయాలైన కమలను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన చెల్కల కాంతయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, చెల్కల సుధీర్ తదితరులున్నారు.

## వివాహిత ఆత్మహత్య

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన అంబటి శృతి(27)అనే వివాహిత మహిళ శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా.. మృతురాలి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ శనివారం తెలిపారు.వివరాల్లోకి వెళితే.. ఎస్.ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం.. ఆత్మకూర్ గ్రామానికి చెందిన శృతి ని,వేములకుర్తి కి చెందిన రాచమల్ల తిరుపతికి ఇచ్చి 2024 సంవత్సరంలో వివాహం చేయగా..గత ఆరు నెలల క్రితం భర్త దుబాయ్ వెళ్ళగా..శృతి గత 15 రోజుల క్రితం తన సొంత గ్రామమైన ఆత్మకూరు కు వచ్చిందని తెలిపారు.శృతి గత 6 నెలలుగా ఒంటరితనాన్ని తట్టుకోలేక,దగ్గు, నిద్రలేమితనం ఆనారోగ్య సమస్యలతో తీవ్రంగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని,మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి,కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్.ఐ తెలిపారు.

## ధర్మారంలో ప్రపంచ యోగ దినోత్సవం

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులుతలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ధర్మారంహైస్కూలో దాదాపు 185మంది విద్యార్థులకు యోగ గురించి పిల్లలకి గంట పది నిమిషాలు యోగ అభ్యాసం నేర్పించి పిల్లల్లో ఎంతో ఉత్తేజ పరచడం జరిగింది.ధర్మారంలో హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు, యోగాభ్యాసం నేర్పడం జరుగుతుంది. హై స్కూల్ హెచ్‌ఎం కోరిక మేరకు ఈరోజు నుంచి వారానికి రెండు సార్లు ఇదే హైస్కూల్లో పిల్లలకి యోగ అభ్యాసం క్లాసు చెప్పడానికి గురూజీ ఒప్పుకోవడం జరిగింది.గురువుని గురుమాతనిలయన్ క్లబ్ అధ్యక్షులు హైస్కూల్ హెచ్‌ఎం శ్రీలత, యోగ గురువుల ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రథమ ఉపాధ్యక్షురాలు శ్రీలత, మరియు యోగా గురువు జంగిల్ సుధాకర్, మాత జంగిల్ మంజుల, గురువులు విచ్చేసినారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కట్ట రమేష్ ఇప్పం మల్లేశం, నాడెం శ్రీనివాస్, అక్కనపల్లి చంద్రయ్య,స్కూల్ టీచర్ అంజయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపర్ తీగ,ఆయిల్ దొంగల అరెస్ట్

### - 100 కిలోల రాగి తీగ,ద్విచక్ర వాహనం స్వాధీనం.

### - ఎస్.ఐ కిరణ్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి పరిసర ప్రాం తాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల నుండి రాగి తీగలు దొంగి లించి ,రైతు లని ఇబ్బందు లకు గురిచేస్తున్న ము ఠాను చాకచ క్యంగా అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే..ఎస్.ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం..మండలంలోని వెల్లుల్ల గ్రామంలో నివాసం ఉంటున్న మోతే సాయి(స్వగ్రామం నిర్మల్),మెటుపల్లి కి చెందిన పల్లపు మల్లేశం అనే నిందితులు ప్రధానంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారని,వీరు ఇరువురిని మొత్తం 6 కేసులలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.అలాగే వారి వద్ద నుండి నుండి 100 కిలోల రాగి వైరు,దొంగతనాలకు ఉపయోగించిన ద్విచక వాహనం, ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టడానికి ఉపయోగించిన కటింగ్ ప్లేయర్, స్క్రూ డ్రైవర్లు,పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇట్టి కేసును చాకచక్యంగా తక్కువ సమయంలో చేదించిన మెట్పల్లి సి.ఐ ఏ.అనిల్ కుమార్,ఎస్ ఐ పి.కిరణ్ కుమార్, కానిస్టేబుల్ లు విశాల,ప్రణయ్ లని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ,మెట్‌పల్లి డిఎస్పి రాములు లు ప్రత్యేకంగా అభినం దించారు.

# నేరాలు-దారుణాలు

## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో గుర్తు తెలియని మృతదేహం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో గుర్తు తెలియని మృత దేహం ఉన్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విఠల్ నగర్ ఏరియాలో ఒక వ్యక్తి పడి పోయి ఉండగా, 108 అంబులెన్స్ వారు ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకు వచ్చారని, అతన్ని వైద్యులు పరీక్షి ంచి సదరు వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారని పేర్కొ న్నారు.ఆ వ్యక్తి వివరాలు తెలియ రాలేదని, మృతదేహంను మార్చ్యూరులో భద్రత పరిచినట్లు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే 8712656516 సమాచారం అందించాలన్నారు.

## ఆటోలో నుండి పడి వ్యక్తి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మందల రామ కృష్ణారెడ్డి (44) అనే వ్యక్తి ఆటోలో నుండి కిందపడి మృతి చెందిన్నట్లు శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం గ్రామానికి చెందిన మందల రామ కృష్ణారెడ్డికి గత కొంతకాలంగా చాతి నొప్పితో బాధపడుతూ ఉండేవాడు. గ్రామంలో నుండి కరీంనగర్ హాస్పిటల్‌కు గ్రామానికి చెందిన ఓ ఆటోలో రామకృష్ణారెడ్డి వారి తల్లితో కలిసి వెళ్తుండగా సదాశివపల్లి గ్రామ సరిహద్దులో రామకృష్ణారెడ్డికి చాతి నొప్పి ఎక్కువగా కావడంతో అరుస్తూ ఆటోలో నుండి కింద పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వైద్య పరీక్షలు చేపట్టగా, అప్పటికే తీవ్ర గాయాలతో రామకృష్ణారెడ్డి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి మందల నీరజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రభాత వార్త, కొనరావుపేట:

కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శనివారం విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందింది గ్రామానికి చెందిన కుడుగల లింగయ్య అనే ఎప్పటిలాగానే చెరువు కట్టపై గేదెను మేతకు తీసుకువెల్లగా అక్కడ విద్యుత్ స్తంభానికి సపోర్ట్ వైరుకు విద్యుత్ ప్రవహించడంతో గేద అక్కడికక్కడే మృతి చెందింది గేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని రైతు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిరక్ష ్యంతోనే గేదె మృతి చెందిందని ఒకవేళ ఎవరైనా గ్రామస్తులు ఆ విద్యుత్ సపోర్ట్ వైర్లు తగిలితే ప్రమాదం జరిగేదని వెంటనే విద్యుత్ స్తంభాలను సరిచేసి విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా కాకుండా చూడాలని గ్రామస్తులు తెలిపారు నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ కచ్చుకాయల బాలరాజు గ్రామస్తులు కోరారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

శనివారం ఉదయం ఒక గుర్తు తెలియని మహిళ (55) మూసి ఉన్న కొత్తపల్లి రైల్వే గేట్ ద్వారా రైలు పట్టాలు దాటుటకు ప్రయత్నించగా దిగువ లైన్ లో వెళ్లే దూరంతో ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనగా ఈడ్చాబడి శరీరం ముక్కలై కాళ్ళ భాగం రైలు పట్టాలపై పడి ఉన్నాయని, తల భాగం ట్రైన్ ఇంజన్ ముందు భాగములో ఇరుక్కొనగా కాజీపేట్ రైల్వేస్టేషన్ లో గమనించి తల భాగాన్ని బయటకు తీసినట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మృతురాలు వద్ద ఎరుపు రంగు చీర, మెరూన్ రంగు జాకెట్ కలవు. ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవు. రైలు పట్టాలపై పడి ఉన్న శరీర భాగలను తీసుకొని వెళ్లి శవాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చరీ లో భద్రపరచనున్నట్లు ఆయన తెలిపారు. రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం అందించాలని సూచించారు.

## శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని పి .బి గార్డెన్స్ లో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ పోతని ప్రవీణ్ గారు విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు. విద్యార్థులు కంప్యూటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషిన్ లెర్నింగ్లలో మంచి ప్రతిభా కనబరిస్తే భవిష్యత్తు విద్యార్థులదే అని మార్గ నిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు కోరుట్ల నియోజకవర్గంలో నాణ్యమైన డిగ్రీ విద్య అందించే ఏకైక డిగ్రీ కళాశాల అరుణోదయ డిగ్రీ కళాశాలన్నారు. మారుమూల పట్టణ ప్రాంతాలలో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ స్కిల్ ప్లస్ ప్రోగ్రాం ద్వారా కళాశాలలో అందించడం



జరిగుతుందన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, కళాశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీస్ లలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈకార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ బారీ, బట్టు హరికృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామీ దేవాలయ మాజీ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జువ్వాడి భవన్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం నివేదిత వృద్ధాశ్రమంలో 25 కేజీల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎంఎ నయీం, పిఎసిఎస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఏంబేరి నాగభూషణం, మ్యాకల నర్సయ్య, నజ్జు, దండవేణి వెంకట్, చిలివెరి విజయ్, యతిరాజం నర్సయ్య, కటుకం దివాకర్, ఏఆర్ అక్బర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, చిట్ మెల్లి రంజిత్, తెడ్డు విజయ్, మచ్చ కవిత, ఎంబేరి సత్యనారాయణ, సైదు గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సోహెల్, ముల్క ప్రసాద్, మ్యాదరి లక్ష్మణ్, దర్శనం రాజు, నంతాబాద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామములోని ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో అదే గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి సంధ్యా రాణి, ప్రధానోపాధ్యాయురాలు నివేదిత, యోగా ఇన్స్పెక్టర్ శ్రీలత, యోగా మాస్టర్ దేవునూరి శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి, బిజెపి నేత తిప్పని సమ్మయ్య, గీత కార్మిక నేత తిప్పని సదయ్య, రాజేష్, అంగన్ వాడి టీచర్స్, ఆశా వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన టీపీసీసీ గల్ఫ్ కన్వినర్ నరేశ్ రెడ్డి

**భీమారం, ప్రభాతవార్త :**



నూతన షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సాధికారిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సెక్రటేరియట్ లో టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, భీమారం గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్ తదితరులున్నారు.

## జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదినం సందర్భంగా కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృష్ణారావు పాటు పడుతున్నారన్నారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతము రాజము, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్, ఎఎంసి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రాకేష్ రెడ్డి, నవీన్ రెడ్డి, జనార్ధన్, సర్కోళ్ళ నరేష్, మార్కెట్ డైరెక్టర్ దోడ బాపురెడ్డి, ఎండీ అయ్యుబ్, వెంకన్న, మహేష్, అశోక్, సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సూచనలతో శనివారం కోరుట్ల మునిసిపాలిటీలోనీ పాత మున్సిపల్ కార్యాలయంలో వీధి ఆహార ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు, మహిళా సంఘల సభ్యులు తయారుచేసినటువంటి తిను బండారాలు, ఇతర పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. పలువార్డులలో తడి, పొడి, హానికార చెత్త, ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్ , సి.ఓ.లు మెప్మా సిబ్బంది, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, వార్డ్ ఆఫీసర్ మహమూద్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## నూతన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ను కలిసిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు మంత్రులుగా సచివాలయం లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కోరుట్లక్రోరుట్ల రూరల్,భీమారం,కథలాపూర్ మేడిపల్లి, ప్రభాతవార్త : జూన్ 21**



అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను కోరుట్ల, మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో పలు విద్యాసంస్థల్లో, కోరుట్ల కోర్టు,సి. ప్రభాకర్ గ్రంథాలయం లతో పాటు పలు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగ వలన శరీర రుగ్మతలు , అలసత్వం , సోమరితనం పోయి ఆరోగ్యంగా వుంటారని అందరూ ప్రతీరోజూ యోగా చేయడం విధిగా అలవర్చుకోవాలని సూచించారు. మితాహారం , యోగ క్రమశిక్షణ మంచి జీవితాన్ని ఇస్తాయన్నారు. కోరుట్ల కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి గౌరవ కసుల్ల పావని ఆధ్వర్యంలో ప్రముఖ యోగ గురువు కస్తూరి రాజన్న గారి నేతృత్వంలో యోగాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కసుల్ల పావని మాట్లాడుతూ"ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ యోగ, ధ్యానం ఎంతో అవసరం. ఇవి మానసిక ప్రశాంతతను ప్రసాదించడమే కాకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు విద్యాసంస్థల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పైడిమడుగు పాఠశాలకు కలర్ ప్రింటర్ బహూకరణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు కు రోటరీ క్లబ్ ఆఫ్ బొంబాయి నార్త్ వెల్ఫేర్ సెంటర్ నిర్వాహకులు రూ. 25వేల విలువగల కలర్ ప్రింటర్ ను అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. పాఠశాల పూర్వ విద్యార్థి ఆడెపు శివ రాములు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆనంద్ కు అందజేశారు. గతంలో కూడా పాఠశాల అభివృద్ధికి ఎన్నో రకాల సేవలను అందించి పాఠశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్న ఆడెపు శివరాములు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆపో్క చైర్మన్ కాసోజిలక్షి ్మ, విద్యార్థులు, వీడిసి చైర్మన్ ,ఆడెపు గణేష్, ఎక్స్ ఎంపిటిసి ,పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరు

## సీఎం,మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లారాయికల్ మండలం జగనాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను కలిసి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్కు లేఖ ధార విన్నవించడంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం 17.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాయికల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని,



జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయనున్నారు.జగన్నాథపూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తోపాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేశారని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు

## తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారుప్రభుత్వం సూచించిన విధంగా ఉదయం సమయంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సూర్య నమస్కారాలు యోగ ఆసనాలు వేశారు ఉదయం యోగాసనాలు వాటి ప్రాముఖ్యత యోగ వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.సరితా దేవి వైస్ ప్రిన్సిపాల్ నగేష్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీఓ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో తనకు కేటాయించిన చాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టిఎన్జిఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మంత్రివర్యులు గారిని కలిసి శాలువా తో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభత్వం తరపున తన వంతు కృషి చేస్తానని అన్నారు. మంత్రిని కలిసినవారిలో రాష్ట్ర సహధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, జగిత్యాల ట్రెసా అధ్యక్షులు ఎండీ. వకీల్, మహమూద్, రవీందర్, నాయకులు పాల్గొన్నారు.



## రాజీమార్గమే రాజా మార్గం

### జిల్లా జడ్జి రత్న పద్మావతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయడం లో కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా జడ్జి రత్న పద్మావతి రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి జూన్ 14 2025 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని జిల్లా జడ్జి రత్న పద్మావతి అబినందించారు జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షి దారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ .అదనపు జిల్లా జడ్జి ళీ. నారాయణ గారు, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ , ఇతర న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా గురువు ఉటూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ గురుజి ఉటూరి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో జరుగిన యోగాలో శనివారం ఆభయాం జనేయ స్వామి దేవస్థానంలో జరిగిన 50 మంది స్త్రీలు పురుషులు పాల్గొని యోగ ప్రక్రియ చేశారు. ఈనాటి కార్యక్రమంలో యోగ గురూజీ ఉటూరి చంద్రశేఖర్ సామాజిక కార్యకర్త రామచంద్రం మరియు మహిళలు,పురుషులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం యోగ చేయడం జీవితంలో ఓ భాగం చేసుకోవాలి

◆ ప్రిన్సిపల్ స్వప్న

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





యోగ చేయడంవల్ల శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఉంటాము యోగా అనేది మన నిజ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలనీ ప్రిన్సిపల్ స్వప్న పేర్కొన్నారు .అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో ఇంటర్నేషనల్ యోగ డే ని ఘనంగా నిర్వహించారు యోగా ఉపాధ్యాయుడితో యోగాసనాల ప్రాముఖ్యత వాటి వల్ల చేకూరే లాభాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ రోజువారి కార్యకలాపాల్లో యోగ నీ అలవర్చుకోవాలని యోగా ద్వారా మానసిక ఉల్లాసం ఆత్మ శుద్ధి శారీరక బలం లాంటివి చేకూరుతాయని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్ రెడ్డి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి ‌ ఇన్చార్జి మల్లికార్జున్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోగల ఎస్కెఎన్ఆర్ కాలేజ్ దగ్గర ఉన్న జయశంకర్ సార్ విగ్రహం వద్ద శనివారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ జగిత్యాల పట్టణ ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు హాజారుకావడం జరిగింది.ఈ సందర్భంగాజగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆలోచన విధానం తెలంగాణ ర్నాష్ట్ర, ఏర్పాటు అయింది భవిష్యత్తు లో కూడా సార్ ఆలోచనలతో స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమకారులు హక్కులను సాధిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గాజుల శ్రీనివాస్‌గౌడ్ జగిత్యాల నియోజకవర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ సంయుక్త కార్యదర్శి పరకాల వేణుగోపాల్ గొల్లపల్లి అధ్యక్షులు మల్లేశం గౌడ్ గొల్లపల్లి అధ్యక్షురాలు గాలిపల్లి సత్తవ్వ ఎండపల్లి అధ్యక్షురాలు తరాల విజయ తది తరులు పాల్గొన్నారు.

# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ◆ సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:

ప్రతి రోజు యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగ అనేది ఒక్కరోజు కాకుండా ప్రతిరోజూ చేయాల్సిన ఆరోగ్య నియమం అని అన్నారు. అంతకుముందు యోగ గురూజీ డా. రాజ రత్నాకర్ వివిధ యోగాసనలు వేయించడంతో పాటు ఎలాంటి ఆసనం వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు. న్యాయవాదులకు ఉచితంగా యోగ నేర్పించడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని అన్నారు. అనంతరం యోగ గురువు రాజారత్నాకర్ ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన



కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ట్రెజరర్ పడిగెల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రాందాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు ఓగులపు శేఖర్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, బద్దం లక్ష్మారెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాసన్, రాజ్ మహ్మద్, మగ్గిడి వెంకట నర్సయ్య, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, గుమ్మడి రాజేశ్వర్ గౌడ్, మగ్గిడి నర్సయ్య, కోల అశోక్ గౌడ్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

# స్వర్ణకారులు ఐక్యతతో మెలగాలి

### ◆ ఘనంగా స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

స్వర్ణకారులు ప్రతీ ఒక్కరూ ఐక్యతతో మెలగాలని,కలసికట్టుగా ఉంటూ స్వర్ణకారుల అభివృద్ధికి కృషి చేద్దాం అని స్వర్ణకార సంఘం నాయకులు పేర్కొన్నారు. మెటుపల్లి స్వర్ణకార సంఘం నూతన అధ్యక్ష,కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం పట్టణంలోని విధిత్ రెడ్డి గార్డెన్ లో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్,స్వర్ణకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బోజి లక్షీ మ్రనారాయణ,జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం కార్యదర్శి గుగ్గిళ్ళ సత్యనారాయణలు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి స్వర్ణకార సంఘం నూతన ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గం.. అధ్యక్షుడిగా వంగల మహేష్,ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సతీష్, ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ ,కోశాధికారిగా మల్యాల శేఖర్ లచే,ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించగా,వారిని సంఘం నాయకులు శాలువాతో సన్మానం చేసి అభినందించారు.ఈసందర్భంగా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ..స్వర్ణకార సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో



ముందుకెళ్తానని,తన ఎన్నికకు సహకరించిన స్వర్ణకార సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ..స్వర్ణకార సంఘానికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు డాక్టర్ బిజ్జరపు శ్రీనివాస్,ఇల్లెందుల శ్రీనివాస్,తొగిటి రమేష్,నాంపల్లి మారుతి,వంగల మహేందర్,బిజ్జరపు భూమేశ్వర్, ఒజ్జెల బుచ్చిరెడ్డి,ఇల్లెందుల రామానుజం,దోనోజి వెంకటేష్, ఇల్లెందుల శ్రీధర్,నాంపల్లి విద్యాసాగర్,తిరుమల చారి, ఇల్లెందుల కిషన్,కోటగిరి దశరథం, ఇల్లెందుల రమేష్,గాలిపెల్లి నాగరాజు,సంఘ ముఖ్య నాయకులు,సంఘసభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ ప్రపంచ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని, అందుకు ప్రధాన కారకులు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ మాట్లాడుతూ,యోగా ద్వారా అన్ని శరీర భాగాలు సక్రమంగా పనిచేస్తాయని అన్నారు.మానసిక, శారీరక ఉల్లాసాలు యోగా ద్వారానే కలుగుతాయని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న అన్నారు.అనంతరం సూర్య నమస్కార ఆసనాన్ని సిబ్బందితో పాటు విద్యార్థులతో చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ హనుమాన్ ఆలయంలో కృష్ణారావు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పుట్టిన రోజు సందర్భంగా కమ్మర్పల్లి శివారులో శనివారం పార్టీ హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జరపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు పోల్కం శివ, విజయ్ పటేల్, కాంగ్రెస్ పట్టణ సేవదల్ అధ్యక్షులు పొన్నాల ఎల్లేష్, బొడ్ల ఆనంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు


ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని రాజారాంపల్లి అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆశిరెడ్డి ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి మాట్లాడుతూ యోగ సాధన చేయడం ద్వారా ఏకాగ్రత సాధించి విద్య లో అద్భుతంగా రాణించి జీవిత లక్ష్యాలను సాధించి అద్భుతమైనటువంటి జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అలవాటు పరచాలి:డిఇఓ రాము

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా నేర్పించాలని జగిత్యాల డీఈవో కే రాము అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ ఉన్నత ప్రాథమిక పాఠశాలను శనివారం సందర్శించి మాట్లాడారు. పాఠశాల ఆవరణమును కలియతిరిగి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ్ భాస్కర్ ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలను ప్రవేటు పాఠశాలలగా మార్చుతున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం పాఠశాలకు వచ్చిన సందర్భంగా డిఈఓ రామును ప్రధాన ఉపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్ సాల్వాతో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్, ఎంఈఓ బండారి మధు, ఉపాధ్యాయులు రమేష్, జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, వేముల కుర్తి, ఎద్దండి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల మాజీ ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ సభ్యులు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసిబి శంకర్, జంగధ్యావతి విజయ్, పెంట లింబాద్రి, లక్కిడి నర్సక్క, పంచాయతీ కార్యదర్శులు మనోజ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జువ్వాడి కృష్ణారావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్ట్‌లు, లతో పాటు పండ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏలాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణారావు జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు పట్టణం లోని జువ్వాడి భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,నాయకులు బెజ్జరపు శ్రీనివాస్, పూదరి నర్సగౌడ్,నునుగొండ నరేష్ కుమార్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,జాజల రాజగోపాల్,నారాయణ గౌడ్,సుంకే ప్రసాద్, సోమిడి శివ పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## రైతన్నలకు మద్దతుగా రాష్ట్ర సర్కార్‌సాగుకు సన్నద్ధం

' రిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

అన్నదాతల సంక్షేమమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది. ఇప్పటికే రుణమాఫీ చేయగా.. సన్నాలకు బోనస్ అందిస్తున్నది. అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నది. ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతుండగా.. రాష్ట్ర సర్కార్ ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నది. అన్నదాతలకు అండగా..ప్రజా ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నది. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 1,87,660 ఎకరాల్లో వరి, 51,460 ఎకరాల్లో పత్తి, 1,600 ఎకరాల్లో మొక్క జొన్న, 1,155 ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 2,48,273 ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు సమాయాత్తమవుతున్నారు. ఖరీఫ్ పంటలు సాగు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు రైతు భరోసా కింద




అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నది ప్రజా ప్రభుత్వం. జిల్లాలోని మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నది. నకిలీ విత్తనాల నివారణకు దాడులు చేయిస్తున్నది. 6,645 మెట్రిక్ టన్నుల యూరియాను.. అలాగే విత్తనాలు అందుబాటులో పెట్టింది.

## యోగాతో అమోఘమైన ఆధ్యాత్మిక శక్తి లభిస్తుంది

వీర్నపల్లి ప్రభాత వార్త:

యోగ వల్ల కేవలం శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానవాళికి ఆధ్యాత్మిక చింతన నైతిక విలువలు కూడా పెరుగుతాయని గర్జనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్ అన్నారు.శనివారం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని ఆంగ్ల ఉపాధ్యాయులు సుల్తాన్ శ్రీనివాస్ విద్యార్థులచే వివిధ రాకలైన యోగసనలు చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ,పాఠశాలలో విద్యార్థులకు ప్రతి రోజు అరగంట పాటు యోగ చేయించడం వలన కండరాలు ఎముకలు బలపడతాయని,మానసిక ఒత్తిడి తగ్గుతుందనీ,శ్వాస తీసుకోవడం



మెరుగవుతుందనీ, హార్మోన్లు సమతుల్యంగా పని చేస్తాయని,రక్తపోటు నియంత్రనలో ఉంటుందని రోగనిరోధక శక్తి మెరుగవుతుందని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విధిగా ప్రతి రోజు అరగంట యోగ చేయించే రకంగా సమయం కేటాయిస్తే బాగుంటుందని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత, రవి నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బ్యాంకర్లను ఆదేశించారు.శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో మార్చి 31, 2025 త్రైమాసిక డీసీసీ, డీ.ఎల్.ఆర్.సి.సమావేశం ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమున్న చోట నూతన బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.500 ఇండ్ల ఉన్న ఆవాసాలలో మొత్తం 323 బ్యాంకింగ్ అవుట్ లెట్ లను జిల్లాలో ఏర్పాటు చేశామని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, జిల్లాలో ఇప్పటి వరకు 343 దరఖాస్తులకు నిబంధనల ప్రకారం పథకం మంజూరు చేసామని అన్నారు. అనంతరం 202526 ఆర్థిక సంవత్సరం సంబంధించి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక మొత్తం 4 వేల 890 కోట్ల రూపాయల రుణాల పంపిణీ లక్ష ్యంగా



తయారు చేయడం జరిగింది. వీటిలో భాగంగా 92 వేల 428 మంది రైతులకు దాదాపు 1700 కోట్ల పంట రుణాల పంపిణీ, 22 వేల 525 మంది రైతులకు 1006 కోట్ల వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ, 10082 మంది రైతులకు 277 కోట్ల వ్యవసాయాధారిత రుణాల పంపిణీ,ఎం.ఎస్.ఎం.ఈ. రంగానికి 612 కోట్ల 30 లక్షల లక్ష ్యంగా నిర్దేశించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ప్రతినిధి వి. సాయితేజ్ రెడ్డి,డిడిఎం నాబార్డు దీలిప్ చంద్రా, యూ.బి.ఐ రీజనల్ హెడ్ డి. అపర్ణ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ టి.మల్లిఖార్జున్ రావు, డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, డి.వి.హెచ్.ఓ.రవీందర్ రెడ్డి జి.ఎం.డి.ఐ.సి. హనుమంతు, ఈ.డి.ఎస్ సి కార్పొరేషన్ స్వప్న, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం



ఆకస్మిక తనిఖీసిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలంలో యోగా దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం శనివారము గంభీరావుపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. యోగా దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణ మండలంలోని దమ్మన్నపేట, నాగంపేట తదితర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు యోగ ఆసనాలు వేసి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం ద్వారా శరీరానికి ఆరోగ్యాన్ని అందించడంతో పాటు, మానసిక ప్రశాంతత కలిగిస్తుందని వివరించారు. విద్యార్థులు తమ దైనిక జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని కోరారు. యోగాభ్యసనం మూలంగా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలపై విద్యార్థుల వివరించారు. యోగా వల్ల దృష్టి శక్తి, మేధస్సు, మనోధైర్యం పెరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి ప్రతినిత్యం యోగా ఆసనాలు చేయాలన్నారు. ఆయా పాఠశాలలో నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు గంధ్యా డపు శ్రీనివాస్, దమ్మన్నపేట సీనియర్ ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ లతోపాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగ డే

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో శనివారం రోజు అంతర్జాతీయ యోగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,యోగ వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్య దృఢత్వం పెరుగుతుందాని తద్వారా కాబట్టి ప్రతి ఒక్కరూ రోజు వారి ఏదేని అనుకూల సమయంలో ప్రతిరోజు ఒక పది నిమిషాలు యోగా చేసినట్లయితే పూర్తి ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రిన్సిపాల్ డా,, కే అశోక్ అన్నారు ఈ సందర్బంగా కార్యక్రమనికి వచ్చిన వారికీ సూచనలు ఇస్తూ యోగ ఆసనాలు నేర్పడం జరిగింది కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్,పిట్ల నాగరాజు,మడుగుల లింబద్రి, భట్టు పిర్యా, బోడ వెంకట్,బానోత్ తిరుపతి నాయక్, వ్యాయమ ఉపాధ్యాయులు మల్లారపు ప్రతాప్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రముతో పాటు కందికట్కూరు, పెద్దలింగాపూర్,వెల్జీపూర్,దాచారం, వల్లంపట్ల,గాలిపెల్లి తదితర పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.హార్ట్ ఫుల్ నెస్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ యోగా గురువు కట్ట సత్యనారాయణ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్,సహాయకులు మహేష్,కిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది.యోగా సనాతన ధర్మంలో భాగమని, అది మన నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు.యోగ వల్ల అనేక లాభాలు ఉన్నాయని విద్యార్థుల మానసిక శారీరక జ్ఞానాత్మక రంగాలలో అభివృద్ధి సాధించడానికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.అనేక యోగాసనాలు పిల్లలకు పరిచయం చేసి ఆచరించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్ఫూర్తి దాత ప్రొ: జయశంకర్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు,తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు,సలీం, కొట్టె వెంకన్న,చదువాల సతీష్, బొంగోని అనిల్,గజ్జెల శ్రీను, ఎంగ్రడ అనిల్,ఎలుక చింటూ,దమ్మని మధు, కూనబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్ర పటానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పాలాభిషేకం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని రేపాక గ్రామ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం చేశారు.గ్రామ పంచాయతీ వద్ద ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు పాలాభిషేకం నిర్వహించారు. రేపాక గ్రామానికి 39 మందికి ఇండ్లు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని లబ్ధిదారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కథ మల్లేశం,దయాసాగర్, గూడ బాబు,రడం సుజాత, ఎట్ల అనిత, ఇందిరమ్మ లబ్ధి దారులు మాసం సురేఖ, రడం లత,ముత్తవ్వ,వర్శిత,సరిత జోగు హారతి,పోతుగంటి స్వరూప, యాగాండ్ల కాంతమ్మ పాల్గొన్నారు.

## యోగా ద్వారా శారీరక,మానసిక రుగ్మతలు దరిచేరవు : పెద్దపల్లి డిసిపి కరుణాకర్

పెద్దపల్లి,ప్రభాతవార్త:

యోగా ద్వారా శారీరక,మానసిక రుగ్మతలు దరి చేరవని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన యోగాదినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారితో కలిసి జ్యోతిప్రజల న చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,ముందుగా ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని



సూచించారు. పిల్లల నుండి పెద్దల వరకు యోగా చేయవచ్చని,యోగాచేస్తే శారీరక,మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అసంక్రమిత వ్యాధులు సోకకుండా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ మాడిఫికేషన్ చేసుకోవడానికి యోగా చాలా అవసరం అన్నారు. అనంతరం యోగ సేవలు అందించిన ఉద్యోగులకు జ్ఞాపికలు ప్రశంసాపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజగోపాల్,రామచంద్ర మిషన్ ప్రతినిధి అంజనాదేవి,పతంజలి యోగానుండి మమత, జిల్లా ఆయుష్ ఇన్‌చార్జి డాక్టర్ అరుణ, వైద్యాధికారులు, రెడ్‌క్రాస్ సభ్యులు రామచంద్రమిషన్‌యోగ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## జిల్లా జైలు లో యోగా దినోత్సవం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జైల్లో యోగా ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి సహకారంతో జిల్లా జైలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జైలు పర్యవేక్షణాధికారి విజయ్ డేని హాజరయ్యారు.జైలు అధికారులతో పాటు ఖైదీలు స్వయంగా యోగ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దైనందిన జీవితంలో యోగ దినచర్యగా మలుచుకోవాలని ప్రశాంత జీవనానికి సంపూర్ణ ఆరోగ్యానికి ఇది ఎంతో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు జైలు అధికారులు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిస కావద్దు ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఓపెన్ హౌస్ కార్యక్రమంనిర్వహించారు.పోలీసులు వాడే ఆయుధాలు,ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కేసుల దర్యాప్తులోపోలీసులు ఉపయోగించే ఆయుధాలను వివరించారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్,పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్లు తో పాటు ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఎలా చేయాలి? గురించి తెలిపారు. పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది పోలీస్‌స్టేషన్లో ఎలాంటి విభాగాలు ఉంటాయి. వాటి గురించి వివరించారు. ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకు గాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేది వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారని యువత డ్రగ్స్ (గంజాయి)కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ (గంజాయి) అలవాటు వలన ఆరోగ్యం చెడిపోయి జీవితాలు నాశనం అవుతాయని యువత నచ్చిన రంగంలో లక్ష్యాన్ని ఎంచుకొని దానిని అందుకోవడానికి కష్టపడి పని చేయాలని తెలిపినారు. అనంతరం మత్తు పదార్థాల వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పొత్కపల్లి ఎస్ఐ నెంబర్ కు 8712656514, ఎవరైనా మత్తుపార్థాలు ఉత్పత్తి చేయడం తయారుచేయడం లేదా సరఫరా చేయడం గురించి సమాచారం తెలిస్తే ఫిర్యాదు చేయడానికి 1908 కు సమాచారం అందించాలని సూచించారు.. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ దీకొండ రమేష్ గారు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వీరస్వామి లక్ష్మీరాజం హెడ్ కానిస్టేబుళ్లు దేవేందర్ కిషన్ కానిస్టేబుళ్లు శంకర్ శివ శంకర్ రవి హరీష్ రామకృష్ణ రాజేందర్ రాము రజిత ధనలక్ష్మి సుస్మిత పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంగ నగర్‌లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... కొంతమంది వారి స్వలాభం కోసం యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు చేసి భవిష్యత్తు నాశనం చేయడం జరుగుతుందని, నేటి యువత చెడు అలవాట్లకు బానిస్సలై చివరకు నేరాలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ కు నివాళులర్పించిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి , మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ నినాదాన్ని వినిపించారు అని 60 ఏండ్ల ఆకాంక్షకు ప్రతిరూపంగా అనుక్షణం తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, తెలంగాణ భావజాల వ్యాప్తిని నలుదిశలా వ్యాపింపజేసిన తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సర్ అని కొనియాడారు సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృతపరచి, రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేశారు అని ఢిల్లీ స్థాయిలో తెలంగాణవాదాన్ని బలంగా వినిపించిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులకు న్యాయం చేసి అండగా నిలబడాలని కోరారు జయశంకర్ సార్ ఆశయాలతోనే ముందుకు సాగుతామని వారి ఫొటోకు పూలమాలలు వేసి ఉద్యమకారులు అందరు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చల్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహారెడ్డి , పలకల కరుణాకర్ రెడ్డి , పలుగువెల్లి రవీందర్ రెడ్డి , నూతి శంకర్ , నూతి రమేష్ , పల్లపు కొమురయ్య , జి రాహుల్ , జంగా అజయ్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిజిఎంకు టిబిజికెఎస్ నేతల సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 వర్క్‌షాప్ డిజిఎంగా పదోన్నతిపై వచ్చిన రాంరెడ్డికి టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ శశాంక్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, సురేందర్, మల్లేశ్వర్ రావు, సురేందర్, రాజు, బాబు, తిరుపతి, బుద్ధార్తి బాపు, శ్రీనివాస్, రాకేష్, అజయ్, కొమ్ము కృష్ణ, రఘు, రాజేష్, శ్రీను, శ్రీకాంత్, నారాయణ, సత్తయ్య, సుధాకర్, ప్రేమ్ చంద్, బాలకృష్ణ, రఫీ తదితరులున్నారు.

## సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులకి వీడ్కోలు సమావేశాన్ని జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నిర్దేశించుకున్న లక్ష్యాలను గమ్యాలను చేరుకోవాలని, అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, శ్యామ్, సుధా, రమ్య, శ్రీనివాస్, రవీందర్, అజయ్ కుమార్, యాదయ్య, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

## ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆగస్టు 15 నాటికి జిల్లాలో భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలో ఎలిగేడు మినహా మిగిలిన మండలాల్లో ఉన్న 200 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి భూ సమస్యల పై 15 వేల 916 దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీటిని పరిశీలించి ఆగస్టు 15 నాటికి పరిష్కరించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:




రామగుండం కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు రామగుండంకు చెందిన సింగం జనార్దన్ శనివారం ఫిర్యాదు చేశారు. ఎన్టీపీసీ కృష్ణ నగర్‌కు చెందిన చింతపల్లి కిషన్ రావు అక్రమంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, పార్కింగ్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించిన విషయంపై నగర కమిషనర్‌కు పలు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆర్‌టిఐ ద్వారా కాంపౌండ్ వాల్, పార్కింగ్ స్థలానికి సంబంధించిన సమాచారం కోరగా కాంపౌండ్ వాల్‌కు ఎలాంటి అనుమతులు లేవని, మెమో ఇచ్చారని పేర్కొన్నారని తెలిపారు. ఆ ఫిర్యాదుపై టౌన్ ప్లానింగ్ అధికారి ఎలాంటి చర్యలు చేపట్టకుండా నామమాత్రంగా నోటీసు జారీ చేసి, కిషన్ రావుతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే దీనిపై విచారణకు ఆదేశించి చర్యలు తీసుకోవాలని ఈ వినతిలో కోరారు.

# కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కాంగ్రెస్‌తో దోస్తీ

- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలి
- అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీ భయపడదు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు

మానకొండూర్,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు శనివారం పత్రిక ఓ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి వరంగల్ సుబేదార్ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేస్తూ, ఉద్దేశపూర్వకంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీ క్యాడర్లో భయాన్ని సృష్టించడానికి కౌశిక్ రెడ్డి ని ప్రభుత్వం అరెస్టు చేయించారని ఆరోపించారు. అక్రమ అరెస్టుపై బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలపై పూర్తిగా విశ్వాసం కోల్పోయిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరితో రేవంత్ రెడ్డి కుమ్మక్కై బిఆర్ఎస్ నాయకుల పైన తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కౌశిక్‌రెడ్డి పై ప్రతికారం తీర్చుకుం టుందని, ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం బేషరతుగా విడుదల చేయాలని జివిఆర్ డిమాండ్ చేశారు.

# యోగాతో ఆరోగ్యం, ప్రశాంత జీవనం సాధ్యం : కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం

పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

యోగా ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, ఆరోగ్యం చేకూరి ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో దినచర్యగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారంతో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, మానసిక ఒత్తిడిని జయించడానికి, ఆరోగ్యం మరియు ప్రశాంత జీవితానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా పోలీసులకు శారీరక, మానసిక ఒత్తిడులు అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించడానికి యోగా అభ్యసించడం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వేల సంవత్సరాల నుండి యోగా



భారత దేశ సంస్కృతిలో భాగంగా ఉండటం మనకు లభించిన గొప్ప గౌరవమని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేక గుర్తింపునిచ్చాయని తెలిపారు. చేసే పనిపై శ్రద్ధ పెంచుకోవడానికి, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని, యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు తదితర ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ పోలీసు యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి మిషన్ పరివర్తన్ లో భాగంగా, జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువతకు వాటి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసి చైతన్యం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీసు కమిషనర్ తో పాటు యోగా కార్యక్రమం లో పాల్గొన్న అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు విజయ్‌కుమార్, వేణు గోపాల్, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, శ్రీలత, సదన్ కుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు జి.ఎస్. అరుణ్ కుమార్ (స్టేట్ టీచర్స్ కోఆర్డినేటర్), జాగిరి రాజు (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్), మాడికంటి సరస్వతి, 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



యోగా అందరికి అవసరమని, సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించినటు వంటి యోగా దినోత్సవ్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. యోగా అనేది పురాతన శాస్త్రమని, ఈ శాస్త్రం ద్వారా సమాజంలో ప్రతిఒక్కరికి లాభాలు చేకూరుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు సరియైన పద్దతిలో యోగా శాస్త్రంలో తెలుపబడినటువంటి నియమావళిని పాటించినట్లైతే ఎటువంటి వైద్య సలహాలు అవసరముండదని తెలిపారు. యోగా శాస్త్రానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, మన దేశంలోనే కాకుండ ఇతర దేశాలలో సైతం ఒక గొప్ప ప్రక్రియగా పరిగనిస్తున్నారని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ వేడుకలను చాలా గొప్పగా ఆదర్శనీయంగా నిర్వహించడం ఒక ఆనవాయితి అని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు ఆసనాలు, ప్రాణయామం ఆసనాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు నాటికలు నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలం లోని ఆధ్యాత్మికం క్షేత్రం అయిన శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో యోగా వేడుకలు శనివారం రోజున నిర్వహించారు. యోగా ట్రైనర్, రాష్ట్రయ స్వయం సేవక్ సంఘ్ తిమ్మాపూర్ ఖండ కార్యవాహ్ ఆవుల కుమార్, వక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సేవా ప్రముఖ్ మెగిలి సంపత్ లు యోగా నేర్పుతూ రోజు యోగా చేయడం వలన మానవ శరీరానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి జూన్ 21వ తేదీ రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏర్పాటు చేసిన తర్వాత ప్రపంచ దేశాలన్నీ యోగా ను నేర్చుకుంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, అచ్చ రవీందర్ తాజా మాజీ ఉపసర్పంచ్ బుద్దార్తి మహేందర్, కంది శంకర్, భీమర లక్ష్మణ్, నక్క రాజేందర్, పడాల శ్రీనివాస్, పొగాకుల రమేష్, గోలి ప్రతీనవ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కయ్యం రజనీకాంత్, నమిలికొండ ప్రశాంత్, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే రసమయికి సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీ రామకృష్ణారావు శనివారం జిల్లా పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు రసమయి బాలకిషన్ అమెరికా ఇతర దేశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తిరిగి స్వరాష్టానికి వచ్చిన సందర్భంగా సన్మానం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు ఎరకల శ్రీనివాస్ గౌడ్, రాజు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


శంకరపట్నం,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై శేఖర్ రెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఉకంటి మధుకర్ సింగిల్ విండో డైరెక్టర్ కలకుంట్ల సత్యనారాయణ రావు, మాజీ సర్పంచ్ సూరం శ్రీనివాస్, నాయకులు సతీషు దేవరాజు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# రూ.1.06 కోట్లతో సీసీ రోడ్డు పనులకు కేంద్ర సహాయ మంత్రి శ్రీకారం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ లోని చైతన్యపురి డివిజన్ లో రూ.1 కోటి 06 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం 57వ డివిజన్ లోని విజేత సూపర్ మార్కెట్ వద్ద 45 లక్షల 20 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వాటితోపాటు చైతన్యపురిలోని బేతల్ చర్చి సమీపంలో రూ. 28 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను, విజేత సూపర్ మార్కెట్ సమీపంలో 33 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆర్సీసీ శ్లాబ్ కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయా పనులన్నీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నిధులతోనే చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**పథకాల అమలు పేదల ధరికి చేరుస్తున్నాము..**
**ఎటిసి సెంటర్ యువతకు వరం..**
**ఒడితల ప్రణవ్**



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపులు సర్వసాధారణం. ఒకసారి ప్రజాసంక్షేమంలో పాలు పంచుకుందామని సేవ చేయడానికి వచ్చినప్పుడు అది గెలుపైన.. ఒటమైన నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో జమ్మికుంట ముఖ్యమంతి రేవంత్ రెడ్డి పాల్గొన్న వేదికపై ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఓడిన.. గెలిచిన నా జీవితం ఇక హుజురాబాద్ ప్రజలకే అంకితమని మాట ఇచ్చాను. ఇక మడమ తిప్పనుగాక తిప్పను. ఇక్కడ ఒటమి చవిచూసిన, అక్కడ భగవంతుడు రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వరంలా అందించాడని, ప్రభుత్వం అందిస్తున్న వరాలను హుజురాబాద్ నియోజకవర్గ సబ్బండ వర్గాల ప్రజలకు చేరవేస్తున్నానని, తనకు తృప్తిగా ఉందని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం నియోజకవర్గంలోని స్థితిగతులను రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించానని, నియోజకవర్గానికి ఒక్కొక్కటిగా ప్రత్యేక ఫలాలను అందిస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 46ఎటిసి కేంద్రాలలో ఒక కేంద్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులకు ముఖ్యమంత్రి కేటాయించడం తనకు తృప్తిగా ఉందన్నారు. అలాగే సాదారణ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఆరు సంక్షేమ పథకాలు పకడ్బందిగా అమలవు తున్నాయన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 5లక్షల నుండి 10లక్షలకు పెంచడం జరిగిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఏ మేరకు అభివృద్ధి జరిగిందో.. ప్రజలకు తెలుసునన్నారు. హుజురాబాద్‌కు ప్రభుత్వ ఐటిఐ కళాశాలను తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న కొద్ది రోజుల్లో నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలను, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నిధులు తీసుకువచ్చి, తీర్చిదిద్దుతామని ప్రణవ్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను మరింత ఆధునికరించి, అన్ని విభాగాలలో అవసరమైన వైద్య సిబ్బందిని, ఆసుపత్రులకు రోగులకు అందుబాటులో ఉంచడం ధ్యేయంగా పనిచేస్తామన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే 9వేల కోట్ల రూపాయలను రెండు గుంటలు మొదలుకుని, ఎన్ని ఎకరాల వరకైనసాగు చేసే భూములకు అన్ని వర్గాల రైతాంగానికి వారం రోజుల లోపు పూర్తి స్థాయిలో వారి ఖాతాలలో ఎకరాన 12వేల రూపాయల చొప్పున సొమ్ము జమ అవుతుందని, ఇప్పటికే సగానికిపైగా రైతాంగానికి వారి ఖాతాల్లో సొమ్ము జమచేయడం జరిగిందన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం కన్పిస్తుందని గతంలో ప్రభుత్వం రైతు భరోసా కింద సంపన్నులైన వారికి, గుట్టలకు, పుట్టలకు, కాల్వలకు, నిరుపయోగమైన భూములకు రియలేస్టేట్ చేసిన భూములకు కొట్లాది రూపాయలు కట్టబెట్టి తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని ఇప్పుడు అలాంటి తప్పుడు పనులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావులేదని ఒడితల ప్రణవ్ స్పష్టం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు తావులేకుండా, కులమతాలకు తావులేకుండా అర్హులైన పేదలందరికి అందిస్తున్నామన్నారు. హుజురాబాద్ మండలంలో అధనంగా 3000 పైచిలుకు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లు అందరికి సన్నబియ్యం అందిస్తున్నామని ప్రణవ్ గుర్తు చేసారు. ఇంక నియోజక వర్గంలో రానున్న నాలుగు సంవత్సరాలలో హుజురాబాద్‌ను మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామని, అదే సంకల్పంతో కష్టపడి పనిచేస్తున్నానని ఒడితల ప్రణవ్ స్పష్టం చేసారు.

**కౌశిక్‌రెడ్డి అరెస్టుకు..**
**ప్రభుత్వానికి సంబంధం లేదు..**

ప్రజాస్వామ్యంలో పాలకులు (ప్రజాప్రతినిధి) ఒక సేవకుడిగా మెదలాలే తప్ప. నాయకుడిగా బిరుసుతో చలామణి అవుతూ, ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి, క్వారీలు, గుట్టల కాంట్రాక్టర్లను బెదిరించిన సంఘటనలో ఏప్రిల్ నెలలో సుబేదారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయి, శనివారం నాడు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని పోలీసులు ఆరెస్టు చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎమైన సంబంధం ఉందా..? అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులు బెదిరింపులకు లోనై ప్రాణభయంతో పోలీసు స్టేషన్‌ను ఆశ్రయిస్తే, కేసు నమోదు చేసిన పోలీసులు చట్టం వారి పని వారు చేసుకుని పోతున్నారు. అలాంటి దానికి రాజకీయంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ, క్వారీ ముఖ్య మంత్రిదని, మంత్రి సీతక్కదని, ఎమ్మెల్యేలదని అనాలోచితంగా మాటలు జారడం ఎంతవరకు సబబు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పెద్దలపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. చట్టం దృష్టిలో ఎవరైన సమానమని, ఎవరు తప్పు చేసిన చట్టం వారిని ఉపేక్షించదని, తన పని తాను చేసుకుని పోతుందని, అంతేతప్ప కౌశిక్‌రెడ్డి అరెస్టుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతమాత్రం సంబంధంలేదని ప్రణవ్ కొట్టి పారేసారు.

# ఘనంగా అంతర్జాతీయ మానవవాద దినోత్సవం




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మానవవాద దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన వికాస కేంద్రం (హ్యుమనిస్టు హౌస్) నందు ప్రపంచ మానవవాద దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మానవ వికాస వేదిక ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానవ సమాజం మనిషిని, మనిషిగా గౌరవించే మానవ సమాజం రావాలని, స్త్రీ, పురుషులు అన్ని రంగాలలో ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా, ఆడ, మగ, లింగబేదం లేని కులం, మతంలేని మనుషులంతా అంటే ఒకటే అనే మానవ సమాజ నిర్మాణం జరిగినప్పుడే మనుషుల్లో భావబేదాలు లేని సమానత్వం వస్తుందన్నారు. తారతమ్యాలు లేకుండా మనుషులుగా జీవించాలని అప్పుడే మనం మానవ నాగరికతకు నూతన అధ్యాయనాన్ని, ఒరవడిని సృష్టించిన వారిమి అవుతామని బుచ్చయ్య అన్నారు. మన దేశం బాగుంటుందనే సిద్ధాంతంతో మానవ వికాస వేదిక పనిచేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య అన్నారు. మానవవికాస వేదిక తెలంగాణ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. మనిషిని మనిషి గౌరవించుకోవడం ఎదుటి వారి మనోభావాలను గౌరవించుకోవడం, తోటి వారు సాటి వారికి సహకరించే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని వక్తలు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మొలుగూరి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి పేరక సుందరయ్య, మానవ వికాస వేదిక జిల్లా ఉపాధ్యాక్షులు కొక్కటి స్వామి, జిల్లా ఉపాధ్యాక్షులు చెదిరం సారంగపాణి, హన్మకొండ జిల్లా ఉపాధ్యాక్షులు ఇల్లందుల రమేష్, సామాజిక కార్యకర్త వేల్పుల భాస్కర్, మిడిదొడ్డి అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.


# బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



**వీణవంక, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గుండెడు క్వారీ ఘటనలో శుక్రవారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హన్మకొండ పోలీసులు అరెస్టు చేయడంతో ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీణవంక మండలంలోని బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు పోతుల నర్సయ్య, మర్రి వరలక్ష్మి స్వామి, నేతలు కాసర్ల సుధాకర్, దొండపాటి సంపత్ రెడ్డితో పాటు తదితరులను వీణవంక ఎస్ఐ ఎ. తిరుపతి శనివారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.




# ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించిన ఎంఈఓ శ్రీధర్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో అక్రమ స్టేషనరి, నోట్ బుక్స్, యూనిఫామ్ లు వంటివి పాఠశాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు కమలాపూర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ నేతృత్వంలో మండల కేంద్రంలోని విశ్వ భారతి పాఠశాల, శనిగరం గ్రామంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలల్లో ఈ తనిఖీలు నిర్వహించారు. శనిగరంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా పుస్తకాలు, యూనిఫాంలు నిల్వ చేసినట్లు గుర్తించారు. అట్టి గదిని సీజ్ చేసి, తదుపరి చర్యల కోసం జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక అందజేస్తామని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

# యోగాతో ఆరోగ్యంగా జీవించవచ్చు

**-- మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి**



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరు యోగా చేయడం ఒక అలవాటుగా మార్చుకొని, తన జీవనశైలిలో ఒక మార్పు తెచ్చుకోవచ్చని మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిడిఏంఏ ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ యోగా డే ను పట్టణంలోని గీతా మందిర్ లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం, ప్రతి అవయవం ఉత్తేజంగా పని చేస్తుందని, యోగ చేయడం వల్ల మానసిక, శారీరక ఉపశమనం కలుగుతుందన్నారు. యోగ చేయడానికి చిన్న, పేద అనే తేడా లేదని, ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం అందరితో కలిసి యోగాలో పాల్గొని యోగా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిబ్బంది ఉస్మాన్ పాషా, జ్యోతి, మంజుల, క్రాంతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక ప్రభుత్వ భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431లో 6 ఎకరాల 30 గుంటల భూమి ఉండగా ఇందులో కొందరు రాజకీయ ముసుగులో ప్రభుత్వ భూమిని భూకబ్జా చేసి అక్రమ లేఅవుట్, ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని, విచారణ జరిపి ప్రభుత్వ భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న సంబంధిత స్థానిక అధికారులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన రెవెన్యూ అధికారులు శనివారం జమ్మికుంట తహాశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యానారాయణ, సర్వేయర్ మనోజ్ రావు స్థల పరిశీలన చేశారు. వారం రోజుల లోపు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో ఎకరాలు 6.30 గుంటల భూమిని సర్వే చేసి నివేదికను తహాశీల్దార్, పై ఉన్నతాధికారులకు సర్వే కాపీ నివేదికను సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎండి. సలీంపాష, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మరో వినూత్న పవర్ ప్లాంట్ నిర్మాణానికి వ్యాపోక్స్ లిమిటెడ్‌కు లెటర్ ఆఫ్ అవార్డు

**500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు**

**సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం వెల్లడి**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**

ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం మేరకు సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తి చేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్టు



రిపోర్ట్ రూపొందించడానికి వ్యాపోక్స్ లిమిటెడ్ అనే ప్రభుత్వరంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం తెలియజేశారు. ఈ తరహా ప్రాజెక్టు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని,సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు.ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపును, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం, డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు,డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్‌డిఎం సుభాని,జనరల్ మేనేజర్ సిపిపి ఎ.మనోహర్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం.సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**విద్యుత్ శాఖపై సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో అన్నివర్గాల ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో విద్యుత్‌శాఖ పని తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష మాట్లాడుతూ, వర్షాకాలంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండవ అవసరమైన చర్యలు



తీసుకోవాలని అన్నారు.జిల్లాలో 7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్ అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. లైన్‌మేన్ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్లపై నుంచి వెళ్ళే హై టెన్షన్ వైర్ల తరలింపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్ఈ ఎన్‌పిడిసిఎల్ మాధవరావు, డీఈలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

**ఎన్టీపీసీ కేంద్రీయ విద్యాలయంలో అవగాహన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం) ప్రభాతవార్త:**

మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు.నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్,మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి హాజరై మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తూ యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తుపదార్థాలు,గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన,సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులతో కలిసి మాదక ద్రవ్యాలు,గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా పిల్లలకు యోగా సాధన వలన ఉపయోగాలు,



యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడు కోవడంతోపాటు మానసికంగా శారీరకంగా ధృడం గా ఉంటామని తెలిపారు.సీపీతో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు సాధన చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్,స్పెషల్‌బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్‌బాబు, రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్,సిసి హరీష్,పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ రక్షణతో బొగ్గు ఉత్పత్తి జరపాలి

**సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

**ఓసిపి 3 రూ.4.91 కోట్లతో హైడ్రాలిక్ షావల్‌ను ప్రారంభించిన జిఎం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేస్తున్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ రక్షణతో బొగ్గు ఉత్పత్తి జరపాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య సూచించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో రూ.4.91 కోట్ల వ్యయంతో బిఇఎంఎల్ సంస్థ నుండి కొనుగోలు చేసిన 6.5 క్యూబిక్ మీటర్ల హైడ్రాలిక్ షావల్‌ను ప్రాజెక్ట్ షావల్ సెక్షన్‌లో జిఎం శనివారం లాంఛనంగా



ప్రారంభించి, ఈ షావల్‌కు గోదావరి అని నామకరణం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్ట్‌కు నూతన యంత్రాలను సమకూర్చుతున్న సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, అధికారుల సంఘం ప్రతినిధి జనార్ధన్, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, గని మేనేజర్ భారత్ కుమార్, కాలరీ ఇంజనీర్ జలపతి, షావల్ ఇన్‌చార్జ్ జనార్ధన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ పర్సనల్ అధికారి సాయికృష్ణ, సంక్షేమాధికారి అజీజ్, ప్రాజెక్టు సెక్రెటరీ మహేందర్, బిఇఎంఎల్ సంస్థ ప్రతినిధులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు లో యోగా దినోత్సవం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జైల్లో యోగా ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి సహకారంతో జిల్లా జైలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జైలు పర్యవేక్షణాధికారి విజయ్‌డేని హాజరయ్యారు. జైలు అధికారులతో పాటు ఖైదీలు స్వయంగా యోగ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



దైనందిన జీవితంలో యోగ దినచర్యగా మలుచుకోవాలని ప్రశాంత జీవనానికి సంపూర్ణ ఆరోగ్యానికి ఇది ఎంతో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు జైలు అధికారులు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## సింగరేణి చరిత్రలోనే మొట్టమొదటి సారిగా మహిళా అధికారులకు రెస్క్యూలో శిక్షణ

**సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య మహిళా రెస్క్యూ సభ్యుల శిక్షణను పరిశీలించిన జిఎం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి చరిత్రలోనే మొట్టమొదటి సారిగా మహిళా అధికారులకు రెస్క్యూలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య తెలిపారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు గత రెండు వారాలుగా ఇస్తున్న ఇనిషియల్ రెస్క్యూ శిక్షణశిబిరాన్ని జిఎం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఆర్జీ 1,2,శ్రీరాంపూర్, భూపాలపల్లి,కొత్తగూడెం ఏరియాలలో పని చేస్తున్న 13 మంది మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) మహిళా అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. మహిళలు సంస్థలోని అన్నీ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఈ శిక్షణ ఒక ఆరంభంగా ఉంటుందని అన్నారు.ఈ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొగలిగే నైపుణ్యం పొందతారని అన్నారు.శిక్షణ విధివిధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జిఎం కె.శ్రీనివాస రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ తిరుపతి,ట్రైనర్స్ కిషన్ రావు, సాజిద్ అలీ, వేణు, సందీప్ కుమార్ తదితరులున్నారు.

## అధిక దిగుబడి సాధించిన ధాన్య సీడ్ కంపెనీ రైతులకు చెక్కుల పంపిణీ

**జూలపల్లి,ప్రభాతవార్త:**



సిరులు కురిపిస్తున్న ఆడ మగవరి సీడ్ టాటా గ్రూప్ ధాన్య సీడ్ కంపెనీ రైతులకు చెక్కులు అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా చీమలపేట గ్రామంలో ఆడమగ వరి పంట సాగు చేస్తున్నారు.ఎన్నడూ కనీ విని ఎరుగని విధంగా ఈ సంవత్సరం ఆడ మగవరి పంటలు వేసి రైతులు అధిక దిగుబడి సాధించారు.టాటా కంపెనీ ధాన్య సీడ్స్ ఆర్గనైజర్ జంగం సతీష్ ఆధ్వర్యంలో రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.ఒప్పంద ప్రకారం ఆడవరి క్వింటాల్ కు 15 వేల రూపాయలు ఉందని అన్నారు.మొత్తం చెక్కులను 52 లక్షల వరకు రైతులకు అందజేశామని ఆర్గనైజర్ సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు రమణ,అశోక్,సంపత్, శ్రీకాంత్,రాజయ్య,నరేష్ , తిరుపతి,శంకర్,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులుగా ఎంఎహెచ్ జావెద్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులుగా ఎంఎహెచ్ జావెద్ నియమితులయ్యారు.ఈ మేరకు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా జిల్లా అధ్యక్షునిగా నియామకమైన జావెద్‌జమాతే ఇస్లామీహింద్ కార్యక్రమాలను ప్రజల్లో ముందుకు తీసుకెళ్లి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా నూతనంగా ఎన్నికైన జావెద్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన జమాతే ఇస్లామి హింద్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆస్తులు,అంతస్థుల కంటే విలువైనది విద్య

### ఎంపిడిఓ జయశీల...చంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్స్ కు సన్మానం

**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో టాపర్ గా నిల్చిన విద్యార్థులకు,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేసారు, ట్రస్ట్ చైర్మన్ సి రామరాజు మాట్లాడుతూ విద్యా దానం మహా దానం అని గ్రామీణ పాఠశాలలో విద్యార్థులను పై చదువుల్లో రాణించడం కోసం ప్రోత్సాహించడంలో చంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ జయశీల మాట్లాడుతూ విలాసాగర్ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, మరియు మండల టాపర్ గా ఈ పాఠశాల నుండే రావడం ఈ స్కూల్ ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం, సమాజంలో భూమి, భవనాలు,



బంగారు ఆభరణాలు,విలువైన వస్తువుల కన్నా విద్య చాలా గొప్పదని ప్రతి విద్యార్థి విద్యనే ఆయుధంగా అనేక విజయాలు సాధించాలని అన్నారు, కార్య క్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ సి రామరాజు లక్ష్మి దంపతులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, సీనియర్ టీచర్ వెంకటహనుమాన్, మోహనకృష్ణ, లక్ష్మయ్య,శోభారాణి, మధు సురేందర్ రెడ్డి, ప్రకాష్,శ్రీనివాస్,శమంతకమని, స్వర్ణలత, క్లస్టర్ సీఆర్పీ తిరుపతి, పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## నవోదయ కు ఎంపికైన రత్నసాగర్ కోచింగ్ సెంటర్ విద్యార్థి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన విద్యార్థి చొప్పదండి పట్టణంలోని శ్రీ పియం జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ఎంపికయ్యారు ఈ మేరకు రత్నసాగర్ కోచింగ్ సెంటర్ విద్యార్థి జాతరగొండ అనురాగ్ విద్యాలయ సమితి ప్రకటించిన రెండవ దశ ఫలితాలలో నవోదయ కు ఎంపికయ్యారు మొదటి దశలో ప్రకటించిన ఫలితాలలో పెరుమండ్ల ప్రవస్తి నవోదయలో ప్రవేశం పొందారు దీంతో రత్నసాగర్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా రత్నసాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు భక్తు సాగర్ డైరెక్టర్ సంభోజి శేఖర్ లు ప్రత్యేకంగా అభినందించారు తమ కోచింగ్ సెంటర్లో నవోదయ శిక్షణతో పాటు ఐఐటి పాలీసెట్ శిక్షణ కూడా అందిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు

## క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఉజ్వల భవిష్యత్తు

### అడాస్ట్రా చైర్మన్ డాక్టర్ ముద్దం నరేందర్ గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త,** క్రీడాకారులను ప్రోత్సహిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అడాస్ట్రా చైర్మన్ డాక్టర్ ముద్దం నరేందర్ గౌడ్ అన్నారు చొప్పదండి పట్టణానికి చెందిన భూసారపు శ్రీనివాస్ కుమారుడు భూసారపు వెంకటేష్ తైక్వాండో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ఉత్తరాఖండ్ వెళ్లడానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని ఆయన అందించి మాట్లాడారు పట్టణ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తే వారికి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు చాలామంది చేయూతలేక నిస్సహాయ స్థితిలో ఉన్నారని అన్నారు కరాటే టైక్వాండో క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసంతో పాటు ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు ఇలాంటి వారిని ప్రోత్సహించాలని కోరారు

## మల్యాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

మల్యాల, ప్రభాతవార్త



భారతదేశం యోగాను ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వంగా అందించిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. అన్నారు, శనివారం స్థానిక సాయి శ్రీనివాస విద్యాలయంలో యోగ దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ అనియోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని ఆత్మశుద్ధిని చేస్తుందని,యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందని, యోగాను ప్రతిరోజు కార్యక్రమం లాగానే అలవర్చుకోవాలని అన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేయడం ద్వారా నేడు దాదాపు 190 పైగా ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నాయనీ అన్నారు.ఈ కార్య క్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం, మాజీ ఎంపిటిసి కొణిదెల రాజన్న. నులుగొండ సురేష్.. కె ల్లేటి రమేష్. మహిపాల్ రెడ్డి. కొక్కెర మల్లేష్ యాదవ్. పోరెడ్డి రంజిత్. గడ్డం నడిపి మల్లేశం. కోను శ్రీనివాస్. గుండేటి గంగారం. నీలం రవి. రుత్త కిషన్. జిల్లాల రమేష్. పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

గంగాధర,ప్రభాత వార్త..



గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా ను అభ్యసించాలని అలాగే విద్యార్థులు కూడా మానసిక, శారీరక ఆరోగ్యం కోసం మరియు పరిపూర్ణ వికాసం పొందడానికి యోగా ను అభ్యసించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మోనిక ,పాఠశాల ఉపాధ్యాయురాలు రాధిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు పలు విద్యాసంస్థలలో స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు పట్టణంలోని పీఎం శ్రీ నవోదయ విద్యాలయంలో రుక్మాపూర్ లోని ఆదర్శ పాఠశాల కళాశాలలో భూపాలపట్నంలోని సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో చొప్పదండి పట్టణంలోని గిర్వాణి బీఈడీ కళాశాలలో ఆర్నకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చొప్పదండిలోని బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ జాతీయ యోగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపల్ మంగతాయారు ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ గురుకుల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి గిర్వాణి బిఈడి కళాశాల చైర్మన్ కొండ గంగయ్య సెయింట్ మదర్ తెరిసా పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ పలువురు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వీధి వ్యాపారస్తుల ఫుడ్ ఫెస్టివల్



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వీధి వ్యాపారస్తుల ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఈ ఫెస్టివల్ను ప్రారంభించి మాట్లాడారు వందరోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు 90 మంది వీధి వ్యాపారస్తులు మహిళా సంఘాలు సంయుక్తంగా తయారుచేసిన 38 రకాల వంటలను తినుబండారాలను ఆయన పరిశీలించారు మహిళలు ఆర్థిక సోవలమ్మన దిశగా పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ అనిత ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని పలువురు ఆర్పీలు మహిళా సంఘ సభ్యులు వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు

## బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా యోగ వేడుకలు



**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా యోగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ యోగా వేడుకలకు హాజరై యోగా యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగాను ఉత్సాహ వంతంగా క్రమశిక్షణతో చేయాలని తెలిపారు. యోగాతో అనేకమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం, పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆది పెరుమాల్ల ఆలయ అభివృద్ధికి పరిశీలన



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం ముత్యంపేట బ్లాక్ సమీపంలో గల ఆది పెరుమాల్ల ఆలయంలో ధూప, దీప, నైవేద్యం అందించేందుకు, ఆలయ అభివృద్ధి కి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కోరడంతో, ఆయన ఆదేశాల మేరకు, శనివారం కరీంనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో శ్రీనివాస్ కొండగట్టు ఆల్నయకు చెందిన అర్చకులు చిరంజీవి లు ఆదిపెరుమల్ల ఆలయాన్ని పరిశీలన జరిపారు, ఆలయ నిత్య దూప,దేవ నైవేద్యాలతో పాటు అభివృద్ధికి కావలసిన నిధులు, భక్తులకు కావలసిన ఏర్పాట్లపై ఈ సందర్భంగా స్థానిక నాయకులు తాళ్ల హరినాథ్ వివరించారు,

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**మల్యాల, ప్రభాతవార్త** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ తో పోటెత్తింది, వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం వల్ల ఆలయ పరిసరాలన్నీ రద్దీమయమయ్యాయి, శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో పెద్ద ఎత్తున బారులు తీరారు, కాగా కొండపైన భారీగా వాహనాల రావడంతో భక్తుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది,

## సనుగుల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

చందుర్తి 21 ప్రభాత వార్త:



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో శనివారంవిద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం, మంచి నీటి వసతి, విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, యూనిఫామ్స్ వాటిపై అవగాహన కల్పించారు. అంటువ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తరగతి గదుల పరిసరాల పరిశుభ్రత గురించి చర్చించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మార్గదర్శకులు జయశంకర్

ప్రభాతవార్త కొనరావుపేట:



తెలంగాణ పోరాట మార్గదర్శకులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆయన జీవితము తెలంగాణ ప్రజలకి అంకితం చేశాడని ఆయనకు మన తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటామని అన్నారు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాస రత్నాకర్ యువజన సంఘం నాయకులు శివతేజ నాయకులు యాస రాజు, రమణారెడ్డి, కాసర్ల రాజు, విద్యానందం దిలీప్ రాకేష్ అన్వేష్ శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు మరువలేనివి

**◆జయశంకర్‌కు ఘన నివాళులు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు పేర్కొన్నారు.పట్టణంలోని స్వర్ణకార,విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ సార్ వర్ధంతి పురస్కరించుకొని శనివారం పట్టణంలో గల ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వర్ణకార,మనుమయ సంఘ అధ్యక్షులు వంగల మహేష్, కొండ మురళి లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన వారిలో జయశంకర్ సార్ మొదటివారని,ఆయన చేసిన త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాధించామని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్,పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, నాయకులు బిజ్జరపు శ్రీనివాస్,ఇంద్రాల ఈశ్వర్,ఎదులాపురం కుమార్, మద్దెనపల్లి స్వామి,గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకట స్వామి,తోగిటి విద్యాసాగర్,కలికోట లక్ష్మణ్,శ్రీపాద సతీష్,మాల్యాల శేఖర్,ఇల్లెందుల కృష్ణమాచారి,తోగిటి రమేష్,నాంపల్లి మారుతి,ఇల్లెందుల శ్రీధర్,వంగల మహేందర్, దొనోజు వెంకటేష్, మేడపుఅశోక్,గుగ్గిళ్ళ లక్ష్మణ్, సనుగుల మాణిక్యం,సంఘసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న గోశాలకు పచ్చి గడ్డి వితరణ

చందుర్తి జూన్ 21 ప్రభాతవార్త:



వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన ఏనుగుల అనిల్ 1500 కిలోల పచ్చి గడ్డిని శనివారం అందజేశారు, గోశాలలో పశువులు మృత్యువాత పడుతున్న విషయాన్ని తెలుసుకొని చలించిన అనిల్ గడ్డిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న భక్తులు లింగం పేట రైతులు చంద్రశేఖర్ రావు, రామరావు, బోడపట్ల జెలేందర్, ఈగ ప్రవీణ్, ప్రతాప్ సహాయ సహకారాలు అందించారు, మల్యాల గ్రామానికి చెందిన టెంట్ హౌస్ మనోహర్ ఆటోను సమకూర్చారు, లింగంపేట ఎంపీటీసీ రమేష్ రావు పలువురిని చైతన్య పరుస్తూ రాజన్న గోశాలకు గడ్డిని తరలిస్తున్నారు. ఇంకా చుట్టూ గ్రామాలలో ఎవరి వద్ద అయిన మిగులు గడ్డి ఉంటే స్వామి వారి కోడెలకు ఇచ్చి పుణ్య కార్యక్రమంలో పాల్గొనాలని రమేష్ రావు పిలుపునిచ్చారు.

## మనిషి మానసిక..శారీరిక ప్రశాంతతకు యోగా

ప్రభాతవార్త కోనారావుపేట:

మనిషి మానసిక శారీరక ప్రశాంతతకు,ఒత్తిడిని జయించడానికి యోగా అభ్యాసం తోడ్పడుతుంది అని ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్ అన్నారు శనివారం అంతర్జాతీయ యోగా





దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన యోగాకార్యక్రమంలో ఎంఈఓ మురళి నాయక్ విద్యార్థులతో యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మనిషి మానసిక,శారీరక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను పాటిస్తున్నాయన్నారు. మనస్సును,శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మికతను అందించేదే యోగా అని చెబుతారు. యోగాను నిత్యం అభ్యసించడం వలన ఒత్తిడిని అధిగమిం చవచ్చని తెలిపారు. భారతదేశంలో వేద కాలం నుంచే యోగ ఉందని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## సైకిల్ కి టక్కరిచ్చిన కారు

### సైకిల్ మీద వెళుతున్న వృద్ధుడు మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన నాగవెల్లి మొండయ్య తండ్రి చంద్రయ్య, 59సం,, లు, మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన నాగవెల్లి మొండయ్య కులం మంగలి అనునతడు తన యొక్క సైకిల్ పై పోస్ట్ ఆఫీస్ పని నిమిత్తం నిన్న అనగా తేదీ 20.06.2025 రోజున మధ్యాహ్నం అందాల 2:30 గంటల సమయంలో వెళ్తుండగా సైకిల్ తో రోడ్డు ఎక్కే క్రమంలో అదే గ్రామానికి చెందిన కమటం రవి తండ్రి రాజమల్లు, 39సం,, కులం మున్నూరు కాపు అనునతడు తన యొక్క కారుని అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ వచ్చి మొండయ్య వెళ్తున్న సైకిల్ కి టక్కరివ్వగా మొండయ్య తలకు, ఇతర చోట్ల బలమైన దెబ్బలు తాకడంతో అతని కొడుకు సతీష్ వెంటనే మృతుని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి ద్వారకామయి ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ నిన్న తేది 20.06.2025 రోజున సాయంత్రం 6:40 గంటలకు చనిపోయినాడు అని డాక్టర్లు తెలిపినట్లు మృతుడి కొడుకు అయినా నాగవెల్లి సతీష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

# వేములవాడ వార్త

## స్వగ్రామం పై మమకారం.. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం

**◆మూడపల్లి గ్రామానికి విశాఖ ఇండస్ట్రీస్ డైరెక్టర్ జేపీ రావు వాటర్ ప్లాంట్ అందజేత**

చందుర్తి జూన్ 21 ప్రభాతవార్త:



సగ్రామంపై మమకారంతో... పుట్టిన ఊరిలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు వచ్చి చేయూత నిచ్చారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో జోగినపల్లి ఎ (జే.పి రావు) తన తల్లి సుచిత జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్దే లక్ష ్యంగా గ్రామస్తులందరూ ముందుకు రావాలని సూచించారు. ఐక్యమత్యంతో ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు,మరో మారు గ్రామస్తులకు చేయూతనిచ్చి విశాల హృదయాన్ని చాటిన జేపీ రావు ను గ్రామస్తులు అభినందించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి జూన్ 21 ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషిచేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను



చందుర్తి మండల కేంద్రంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జయ శంకర్ చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ నాయకులు నల్మాస్ రవీందర్ రెడ్డి. పోతురాజు నాగేష్ గుడిసెరమేష్ మొగిలి రవి లక్ష్మణ్. అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

ఎండపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తెలంగాణ జాతి ఉద్యమా పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సారు 14వ వర్ధంతిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తుది శ్వాస వరకూ పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుకుడు సీపెల్లి శంకరయ్య ఎర్రోజు వెంకటాచారి తిప్పర్తి గౌరయ్య చారి పోలోజు శ్రీనివాస్ చారి కొత్త బ్రహ్మయ్య చారి సింహరాజు లక్ష్మీ ్మనారాయణ చారి ముల్కల శ్రీనివాస్ చారి గొల్లపల్లి పుల్లయ్య చారి మడప సత్యనారాయణ చారి కట్ట శ్రీకాంత్ చారి చొప్పదండి అరవింద చారి మడుపు రణధీర్ చారి తిప్పర్తి సత్యనారాయణ చారి మడప మనోజ్ చారి కొమ్ము రాంబాబు రావు హనుమంతరావు గోన చంద్రారెడ్డి కట్ట ఆనందం తదితరులు పాల్గొన్నారు

# మా కొడుకు న్యాయం చేయండి

- అచేతన స్థితిలో ఉన్న యువకుడితో ధర్నాకు దిగిన తల్లిదండ్రులు

మంథని,ప్రభాతవార్త:





పోలీసు కేసు, దెబ్బలకు భయపడి ఆత్మహత్య యత్నానికి పాల్పడి అచేతన స్థితిలోకి వెళ్లిన యువకుడిని అంబులెన్స్ లో ఉంచి తల్లిదండ్రులు స్థానికుల సాయంతో ధర్నాకు దిగిన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడి తండ్రి దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం గత ఖరీఫ్ పంట కొనుగోలు సమయంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద గొడవకు పాల్పడుతున్నారుఅంటూ కొంత మంది ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో అకారణంగా తన కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేయడంతో పాటు కొట్టారన్నారు. కేసు కారణంగా మనస్థాపానికి గురైన నా కుమారుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. తన కొడుకును బ్రతికించుకునేందుకు తాను తీవ్రంగా శ్రమించానని ఆవేదన వ్యక్తం చేశాడు. తన కుమారుడు కోమాలో ఉంటూ అచేతనంగా మంచానికే పరిమితమయ్యాడని.నా కొడుకుకు ఇంత అన్యాయం జరిగినా,నా కొడుకును ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బాధితుల పై ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, వైద్య ఖర్చులకు నష్టపరిహారం కూడా అందించడం లేదని వాపోయాడు. పైగా నన్ను నా కుటుంబాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినా పట్టించుకోవడం లేదన్నారు. దీంతో విసుకు చెందిన తాను అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాకు దిగాను అన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి బాధితుడికి నచ్చచెప్పి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. సుమారు గంటపాటు ఈ ధర్నా కొనసాగగా ట్రాఫిక్ అంత రాయం కలిగింది.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

మంథని,ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను శనివారం మంథనిలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం సభ్యులు స్థానిక బొక్కల బాబు వద్ద ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలు వేసి అర్పించారు. జయశంకర్ సార్ తెలంగాణకు చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్ కుమార్ స్వర్ణకార సంఘ నాయకుల పూసల బాలాజీ, సిరికొండ నాగన్న, సూర్య ప్రకాష్ దేవరకొండ నాగేష్ సిరికొండ శ్రీనివాస్, సత్య ప్రకాష్, కొండపర్తి నరహరి, కొమురోజు వేణు, బొల్లంపల్లి లక్ష్మణ్ తో పాటు స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువ ఉద్యోగులపైనే సింగరేణి భవిష్యత్

సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య

16 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యువ ఉద్యోగులపైనే సింగరేణి భవిష్యత్ ఆధారపడి ఉందని, గైరుహాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థను అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా కృషి చేయాలని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా జీఎం కార్యాలయంలో 16 మంది మాజీ ఉద్యోగుల వారసులకు జీఎం బి.వెంకటయ్య కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేశారు. వీరికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. భూగర్భ గనులలో అన్ని రకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని, వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజీఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ తదితరులున్నారు.

## యోగ ద్వారా మానస ప్రశాంతత సిద్ధిస్తుంది

మంథని,ప్రభాతవార్త:



యోగ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని మంథని సీనియర్ సివిల్ జడ్జి బి భవాని అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వి భవాని మాట్లాడుతూ యోగ సాధన ద్వార మానసిక, శారీరక దృఢత్వం సంక్ర మిస్తుత్దన్నారు,హై కోర్టు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమ నిర్వహణ జరిగిందన్నారు.బార్ అసోషియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో పనిచేసేవారు అధిక ఒత్తిడికి లోనవుతారని,యోగ సాదన ద్వార దీనిని అధిగమిచవచ్చని,ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలన్నారు,బార్ అసోసియేషన్ ఉపాద్యక్షులు కె.రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు యోగాను పరిచయ చేశాన్నారు,ఈ కార్యక్రమంలో ఎజిపి బోట్ల ఆంజనేయులు, న్యాయవాది శశిభూషణ్ కాచె, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా మన సంస్కృతిలో ఒక భాగం

బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



యోగా మన సంస్క ృతిలో ఒక భాగమని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా లక్ష్మీనగర్ మండలం దుర్గానగర్‌లోని ఆర్‌కె గార్డెన్స్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసికఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యం ఆచరించాలని సూచించారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పలువురు యోగ శిక్షకులు వివిధ ఆసనాలు,ప్రాణాయామాలు నేర్పించారు.మహిళలు,యువత, వృద్ధులు పెద్దఎత్తున పాల్గొని ఉత్సాహంగా యోగ సాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను కందుల సంధ్యారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సరోత్తం రెడ్డి, హారిక, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, నాయకులు ముసుకుల భాస్కర్ రెడ్డి, పిడుగు కృష్ణ,కోడూరి రమేష్,జక్కన బాలు,సిలారపు కళ్యాణ్, బుంగ మహేష్,దాసరి సుమలత,అంజలి,లలిత, ప్రశాంతి, మంజుల తదితరులున్నారు.




## మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దు

మంథని రూరల్ ప్రభాతవార్త:



రెవెన్యూ శివారులోని రెడ్డి చెరువులో మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని మంథని తహసిల్దార్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో మట్టి మాఫియా రాజ్యమేలుతుందని ఇటుక బట్టి యజమానులు మట్టి మాఫియా కుమ్మక్కై సహజ వనరులైన నల్ల మట్టిని దోచుకెళుతున్నారని విమర్శించారు. చెరువులో మట్టి తీయాలంటే రెవెన్యూ ఇరిగేషన్ మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఇచ్చిన నివేదికల ఆధారంగా అధికారులు అనుమతులు ఇవ్వాలని ఆ తర్వాతనే మట్టిని తీయాలని ఉన్నతాధికారులు ఏకపక్షంగా అనుమతులు ఇవ్వడం ఏంటనిప్రశ్నించారు.రెడ్డిచెరువు లో మట్టి వ్యాపారులు విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్నారని చెరువుశిఖం భూమిని కూడా వదలటం లేదని అన్నారు.ఇప్పటికే రెడ్డి చెరువు మట్టి తవ్వకాలకు రెండుసార్లు అనుమతులు ఇచ్చారని అన్నారు.ప్రభుత్వానికి అతి తక్కువ సీనరేజ్ చార్జీలు చెల్లించి కోట్లాది రూపాయలను దండుకుంటున్నారని అన్నారు. మట్టి లారీలు రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా ఓవర్‌లోడ్ తో నడపడం వల్ల రహదారులు దెబ్బతింటున్నావని అన్నారు.అధికారులు ప్రభుత్వ చెరువులు సంరక్షణ మరియు ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారా లేదా ఇటుక బట్టి యజమానులు మట్టి మాఫియా సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారా అని ప్రశ్నించారు. భావితరాల కోసం రెడ్డి చెరువు సంరక్షణను దృష్టిలో పెట్టుకొని అధికారులు మళ్లీ మూడవసారి మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని కోరారు.

## మంత్రిని కలిసిన ఆసంపల్లి

మంథని,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సింగరేణి ముద్దుబిడ్డ ఆసపల్లి శ్రీనివాస్ (వాసు) శనివారం రాష్ట్ర సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చం అందించారు.రాష్ట్ర సచివాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆయన కలుసుకొని శుభాకాంక్షలు అందజేశారు. ఎస్సీల సంక్షేమం కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై శేఖర్ రెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఉకంటి మధుకర్ సింగిల్ విండో డైరెక్టర్ కలకుంట్ల సత్యనారాయణ రావు, మాజీ సర్పంచ్ సూరం శ్రీనివాస్, నాయకులు సతీషు దేవరాజు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ శాఖల మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సంక్షేమ శాఖల మంత్రి గా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.డా"బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లోని తనకు కేటాయించిన మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 13 లో శనివారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం సంక్షేమ శాఖల (ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ,వికలాంగుల,వృద్ధుల)మంత్రిగా వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గొల్లపల్లి మండలానికి చెందిన వివిధ హోదా కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంక్షేమ శాఖల మంత్రి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మాజి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్ర శేఖర్ రావు,మాజీ



సర్పంచ్ చిర్ర గంగాధర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తెన శివయ్య,మాజి ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్,గుంజపడుగు మాజి ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్,నాయకులు కాసారపు ప్రవీణ్, కొండ్ర గంగారెడ్డి,సురిగినేని రాజేశ్వరరావు,తడగొండ విజయ్,పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ధర్మపురి వార్త

## మురుగు కాలువలో నీటిని తొలగించాలని వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మురుగు కాలువ లో నీరు నిలిచి దుర్వాసన తో పాటు దోమలు, ఈగలు తయారవుతున్నాయని దాని వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నామని మురుగు కాలువ లో నిలిచిన నీటిని తొలగించాలని ఎంపీ ఓ సురేష్ రెడ్డికి శనివారం వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గొల్లపల్లి మండల కేంద్రంలోని 8 వ వార్డులో యాదవ సంఘం వీధిలో కొంతకాలం క్రితం డ్రైనేజీ నిర్మించారు.డ్రైనేజీ లోని వ్యర్థ నీరు తమ పొలంలోకి వచ్చి పంట చెడిపోతుందని కింది రైతు డ్రైనేజి నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశాడన్నారు.గృహాలలోని వ్యర్థనీరు డ్రైనేజీలకు రావడం డ్రైనేజీ నీరు కిందికి వెళ్లే అవకాశం లేకపోవడంతో డ్రైనేజీలోనే నీరు నిల్వ ఉంటుందని దాంతో దోమలు , ఈగలు తయారై వార్డు ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.గత నెలలో 10 సంవత్సరాల పాపకి పాము కరిచి ప్రాణాపాయం తప్పిందని దాంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.మురుగు కాలవలో నీరు నిల్వ ఉండటంతో విషపురుగులు సంచరిస్తున్నాయని వర్షా కాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల తాము అనారోగ్యాల బారిన పడుతున్నామని ఉన్నతాధికారులు స్పందించి నీరు వెళ్ళే అవకాశం లేకున్నా మురుగు కాల్వ నిర్మించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని మహిళలు,కాలనీవాసులు కోరారు.

## పరిపూర్ణ జీవనానికి యోగ చక్కటి మార్గం

**◆ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి**

ఎండపల్లి, ప్రభాతవార్త:



పరిపూర్ణ జీవితానికి యోగ చక్కని మార్గమని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో ఘనంగా నిర్వహిం చారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ శారీరక వ్యాయామానికి సమయం కేటాయించలేక అనేక



వ్యాధులకు గురవుతున్న టువంటి ఈ ఆధునిక జీవన సమయంలో శారీరక మానసిక ఆరోగ్యానికి ఆధ్యాత్మిక సంతృప్తికి యోగ చక్కటి మార్గమని రోజు ఒక గంట సమయం కేటాయించి యోగ సాధన చేయడం ద్వారా ఏకాగ్రత సాధించి విద్య లో అద్భుతంగా రాణించి జీవిత లక్ష్యాలను సాధించి అద్భుతమైనటువంటి జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి ఎం నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి జి శిరీష విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి అరెస్టును ఖండించిన పింగిలి రమేష్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ ఎయిర్ పోర్టులో వరంగల్ జిల్లా సుబేదారి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఓటు వేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాడని, అలాంటి వ్యక్తిపై రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. బేషరతుగా ఆయన పై పెట్టిన కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో మరో ఉద్యమం తప్పదని ఆయన అన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల వ్యాప్తంగా యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు,గ్రామాలలో యువతీ ,యువకులు పాల్గొని యోగాసనాలు వేశారు.ఆయా గ్రామాల్లో పలువురు యోగాసనాల ప్రాముఖ్యతను వివరించి మెళకువలు నేర్పించారు.వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకోవాలని ప్రతిపాదన చేశారని. ఈ ప్రతి పాదనకు ఐరాస ప్రతినిధులలో ని 193 మందిలో 175 మంది మద్దతు ఇచ్చారన్నారు. యోగాతో మానసిక ఉల్లాసం, శరీర దృఢ త్వం ఏర్పడుతుందని ప్రతిఒక్కరూ విధిగా యోగాను అలవాటూ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ॥జయశంకర్‌కు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయ శంకర్ సార్ నిరంతరం కృషి చేసి రాష్ట్ర ఆకాంక్షను రగిలించారన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన మహనీ యడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీ కోటి భూమయ్య, మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్, భాస్కరాచారి, లక్ష్మణ చారి, శంకరయ్య, సత్యనారాయణ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బొంతుపల్లిలో కాపర్ వైర్ చోరీ

**◆ కేసు నమోదు**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ శివారులో గల ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాపర్ వైర్ చోరికి గురైనట్లు అదే గ్రామానికి చెందిన కత్రపెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక లక్ష్మీ నరసింహ ఏసీ గార్డెన్ లో దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దామెర రాం సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన కోసం ఒక గంట సమయం కేటాయించుకుంటే ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని సూచించారు. యోగా సాధన తో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని ప్రపంచ దేశాలు సైతం యోగాతో ఆరోగ్యం మెరుగవుతుందని గుర్తించాయని పేర్కొన్నారు. ప్రపంచంలో 172 దేశాలు యోగాను గుర్తించడం, ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం అనేది భారతదేశం గొప్పతనం అని అన్నారు. అనంతరం యోగ సాధకులకు అమృత ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్‌స్ట్రక్టర్లు గుడ్ల నరహరి, పెద్ది శివకుమార్, గొల్లపల్లి సుమలత, సంగి మంజుల, ఉద్యోగులు,వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడతాం

**■కేంద్ర మంత్రి బండి,**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి పునరుద్ఘాట్టన**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



రాజకీయాలకు అతీతంగా మానకొండూర్ నియోజవర్గ అభివృద్ధికి పాటుపడతానని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. శనివారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని 75 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డును వారిద్దరు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలని, అభివృద్ధికి రాజకీయాలు అడ్డం కాకూడదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చెప్పారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లితో కలిసి అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు.ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గన్నేరువరం కరీంనగర్ మధ్య దూరభారాన్ని తగ్గించేందుకు మానేరుపై బ్రిడ్జి నిర్మించే విషయమై కేంద్ర రోడ్డు రవాణా రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరినట్టు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఢిల్లీ వచ్చినప్పుడు కూడా సదరు మంత్రిని కలిశామని ఆయన గుర్తు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలు వేరైనప్పటికీ అభివృద్ధి విషయంలో ఇద్దరం అన్నదమ్ముల మాదిరిగా కలిసి పని చేస్తామన్నారు. కరీంనగర్ ఎంపీ లాడ్స్ నుంచి సింహభాగం మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. నియోజవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల గురించి అడిగిన తడవుగానే నిదులు మంజూరు చేస్తున్నారని, అభివృద్ధి విషయంలో బండి తనదైన ముద్ర చూపిస్తున్నారని కవ్వంపల్లి కొనియాడారు. గన్నేరువరం నుంచి కరీంనగర్ వెళ్లేందుకు రహదారి మార్గం సరిగా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదంలో క్షతగాత్రులను, పాముకాటు గురైన వారిని, ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించేందుకు దూరభారం ఎక్కువ కావడంతో సకాలంలో చేర్పించలేక ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని ఆయన చెప్పారు. గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి నుంచి ఎల్లందల్ వరకు మానేరుపై వంతెన నిర్మించడం వల్ల 25 కిలో మీటర్ల దూరం తగ్గుతుందన్నారు. మానేరుపై వంతెన నిర్మించడం ద్వారా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఇందుకు అవసరమైన నిధులు గడ్కరీ ద్వారా మంజూరు చేయించాలని ఆయన కేంద్ర మంత్రి బండిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మంజుల భార్గవి, ఓఈ సురేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, గుంటి భూమయ్య,పోలు రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య బోధనలను అందించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



విద్య అకామిడేషన్ ఆరంభంలో విద్యార్థులకు మెరుగైన విద్య బోధనలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో కూర్చొని విద్యా బోధనలను పరిశీలించారు. జిల్లా ఉపాధ్యాయులతో మాట్లాడారు. పార్టీ అంశం బోధన ఐ ఎఫ్ టి ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు అందించాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కిచెన్ వంటగది సామాగ్రి, పప్పు దినుసులను, వంటనూనె వంటకు సంబంధించిన సరుకుల నాణ్యత పరిమాణాలతో కూరగాయలు కూడా నాణ్యంగా ఉండాలని, విద్యార్థులకు మంచి భోజనం అందించాలని సూచించారు. వాటితో పాటు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంను సందర్శించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వన మహోత్సవం ఏర్పాట్లకై మొక్కలను నాటేందుకు పెంచుతున్నటువంటి నర్సరీని పరిశీలించారు. వన మహోత్సవం కొరకు చాలా రక రకాల మొక్కలను ఎక్కువగా పెంచాలని అధికారులను ఆదేశించారు. అందులో పండ్ల తోటలు జామ, సీతాఫలం, అల్ల నేరేడు, దానిమ్మ, సపోటా, నిమ్మ, మునుగ చాలా రకాల మొక్కలను పెంచాలని అధికారులకు ఆదేశించారు. నర్సరీలో దాదాపు 47 లక్షల మొక్కలకు పైగా పెంచు తున్నామని తెలిపారు. వన మహోత్సవం కొరకు ఈ నర్సరీ నుండి దాదాపు 35 లక్షల మొక్కలను. ఇస్తున్నమని తెలిపారు. అధికారులకు వన మహోత్సవం ఏర్పాట్లపై సిద్ధం చేసుకోవాలి గుంతలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, డి ఇ ఓ కే రాము, ఇబ్రహీంపట్నం ప్రత్యేక అధికారి డిఆర్డిఓ రఘువరన్, తాహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో కొమురయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన మంత్రి అడ్లూరి

**శుభాకాంక్షలు తెల్పిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రసీ్స,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగ, వయోవృద్దుల శాఖ మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈనెల 8న మంత్రిగా లక్ష్మణ్ కుమార్, ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే.అర్చకులు, వేద పండితులు,క్రిస్టియన్ మత పెద్దలు, మంత్రి అడ్లూరి చాంబర్ లో వేదమంత్రాలతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ , ధర్మపురి , జగిత్యాల, చొప్పదండి , వేములవాడ, పెద్దపల్లి ,రామగుండం, తదితర నియోజకవర్గల నుండి కాంగ్రెస్ శ్రేణులు నాయకులు, మంత్రి లక్ష్మణ్ కుమార్, అభిమానులు అను చరులు తరలి రావడంతో సెక్రటేరియట్ మొదటి అంతస్తు ప్రాంగణం పోటెత్తింది. పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని అభిమానుల రద్దీని క్రమబద్ధీకరిం చారు.ధర్మపురి నియోజకవర్గం నుండి బుగ్గారం, పెగడ పల్లి, ధర్మారం, గొల్ల పల్లి, ధర్మపురి, వెల్గటూర్ మండలాల నుండి వేముల సుభాష్, తాటిపర్తి శోభరాణి,ఎన్నం కిషన్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, రాములు నర్స గౌడ్, దినేష్, లక్ష్మణ్, శ్రీనివాస్,శైలెందర్రెడ్డి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి భవనం
# గడువులోగా పూర్తి చేయాలి

**◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీసిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా
# జగిత్యాలలో భవ్యంగా యోగా కార్యక్రమం

**◆పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఇతరులతో కలిసి యోగా ఆసనాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. పౌరులు అందరూ ప్రతిరోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని కోరుతున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ జిల్లా అధికారులు, విద్యార్థులు, వివిధ విభాగాల ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఆయుష్ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సేవల్లో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో అగ్రగామి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అందించే ఓపి, వెల్ నెస్ సేవలు, జాస్ కమిటీ సమావేశాలు , ఇతర అన్ని రకాల సేవలలో రాష్ట్రం మొత్తంలో జగిత్యాల జిల్లా వరుసగా ఏప్రిల్ మరియు"మే" మాసాల్లో స్థిరమైన సేవలు అందిస్తూ అగ్రస్థానంలో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లాలో ప్రతినెల ప్రోగ్రాం అధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్టు అధికారితో పాటు, జిల్లా కార్యాలయంలోని సిబ్బంది, ప్రాథమికఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలను సందర్శిస్తూ, రికార్డులను తనిఖీ చేస్తూ ఆరోగ్య సేవలు మెరుగుపరచడానికి, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ తోడ్పాటునందించడం, సిబ్బంది అందరూ కూడా సహకరించడం వల్ల అభివృద్ధి సాధ్యమైనది అని, అలాగే కాలానుగుణ వ్యాదుల నివారణ, నియంత్రణలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, ప్రతిరోజూ సిబ్బంది, జ్వర సర్వే నిర్వహించడం, డ్రైడే, పాటించేలా చేయడం, గతంలో జ్వరాలు అధికంగా నమోదైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టడం, గ్రామ మండల స్థాయిలో వివిధ ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థలు , మహిళా సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులను బాగస్వామ్యం చేస్తూ, ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నది. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మరియు ఇతర ఉన్నతాధికారులు విరివిగా క్షేత్ర ప్రర్యటనలు చేయడం ద్వారా వైద్య ఆరోగ్య సేవల్లో గననీయమైన అభివృద్ధి సాధ్యమైంది. ఇందులో భాగస్వామ్యులైన, అధికారులకు, వైద్యాధికారులకు, ప్రోగ్రామ్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బందికి, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ , సేవల్ని ఇలాగే కొనసాగించి జిల్లా ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య అధికారి డా. ఎన్. శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారులు డా. సమ సమీయుద్దీన్, డా. ఏ. శ్రీనివాస్, డా. అర్చన, డా. జైపాల్ రెడ్డి, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి తులసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ప్రపంచ యోగ దినోత్సవం

**ధర్మారం ప్రభాతవార్త:**

ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులుతలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ధర్మారంహైస్కూలో దాదాపు 185మంది విద్యార్థులకు యోగ గురించి పిల్లలకి గంట పది నిమిషాలు యోగ అభ్యాసం నేర్పించి పిల్లల్లో ఎంతో ఉత్తేజ పరచడం జరిగింది. యోగ గురువు, మాత విద్యార్థులకు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగా అభ్యాసం గురించి ఈరోజు జరుపుకుంటున్న యోగ అభ్యాసం ప్రపంచమంతా తెలవాలి, యో అందరికీ ఉపయోగపడుతుంది.కాన్సెప్ట్ తో ఈరోజు ధర్మారంలో హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు, యోగాభ్యాసం నేర్పడం జరుగుతుంది. హై స్కూల్ హెచ్ఎం కోరిక మేరకు ఈరోజు నుంచి వారానికి రెండు సార్లు ఇదే హైస్కూల్లో పిల్లలకి యోగ అభ్యాసం క్లాసు చెప్పడానికి గురూజీ ఒప్పుకోవడం జరిగింది.గురువుని గురుమాతనిలయన్ క్లబ్ అధ్యక్షులు హైస్కూల్ హెచ్ఎం శ్రీలత, యోగ గురువుల ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రథమ ఉపాధ్యక్షురాలు శ్రీలత, మరియు యోగా గురువు జంగిల్ సుధాకర్, మాత జంగిల్ మంజుల, గురువులు విచ్చేసినారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కట్ట రమేష్ ఇప్పం మల్లేశం, నాడెం శ్రీనివాస్, అక్కనపల్లి చంద్రయ్య,స్కూల్ టీచర్ అంజయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## వెల్ది హెచ్ఎం శ్రీనివాస్

**మానకొండూర్, ప్రభాతవార్త:**

ప్రతిరోజు యోగ చేయడం వలన ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తామని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం రాపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల పరిధిలోని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ ల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ...యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన బహుమతి అన్నారు.యోగ ద్వారా ఆసనాలు ప్రాణాయామం,ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటూ ఆనందమయ జీవనం సాగించవచ్చున్నారు.యోగ జాతీయ ఛాంపియన్ పయ్యావుల లహరిక విద్యార్థులకు, ఉపాధ్యాయులతో యోగాసనాలను చేయించారు. ప్రతిరోజు యోగా చేయడం వలన చదువులో ముందుండి మంచి మార్పులు సాధించవచ్చు అన్నారు.అనంతరం లహరికకు పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య,వనజ,గోవర్ధన్,వెంకటేశ్వర్లు,మజహార్, శ్రీనివాస్, యూనిస్ పాషా, పురుషోత్తం, రజిత, సుదర్శన చారి, వెంకటేష్, హరిప్రియ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అదనపు జిల్లాన్యాయ స్థానంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భారతీయ సంప్రదాయంలో యోగకు ఎంతో ప్రాముఖ్య ఉందని,యోగాతో మనదేశానికి ప్రపంచ గుర్తింపు వచ్చిందన్నారు.పెరిగిన బిజీ ప్రపంచంలో యోగాను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.అనంతరం యోగ గురువు గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో యోగ ప్రాముఖ్యతను, ఆసనాల గురించి వివరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, క్రీడా సాంస్క ృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య, బల్మూరి అమరేందర్ రావు, ఏలేశ్వరం చంద్రమోళి, ఆరే మధు, సీతాకారి చంద్రశేఖర్, కాదసి శేఖర్, దాదా సలాం, వరలక్ష్మి, లావణ్యతోపాటు న్యాయవాద, ఉద్యోగుల సంఘం నాయకులు ఆసరి శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస రాజు, సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# దైనందిన జీవనంలో యోగా తప్పనిసరి

## కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ప్రస్తుత బిజీ బిజీ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ తమ దైనందిన జీవనంలో యోగా సాధన చేయాలని, తద్వారా అనేక ఒత్తిళ్లను అధిగమించవచ్చని కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గోదావరిఖని కృష్ణవేణి విద్యా సంస్థలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను ప్రతివిద్యార్థి నిత్య జీవితంలో చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు.యోగా ఆరోగ్య ప్రదాయనని అన్నారు.ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయని,శారీరక, మానసిక రుగ్మతలు దరిచేరవని తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఆసనాలు వేశారు.ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

మానసిక, అనారోగ్య సమస్యలు అధిగమించడానికి యోగ సాధన సరైన మార్గమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేణు అన్నారు. శనివారం రోజున అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ వేణు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు దరిచేరుతు న్నాయని వాటిని అధిగమించడానికి యోగ చేయాలని సూచించారు.కళాశాల యోగ మాస్టర్ భాస్కర్ విద్యార్థులతో అధ్యాపకులచే పలు యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. తిరుపతి అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జపాక సుదర్శన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్రత్యేకంగా యోగకు సంబంధించిన 10 యోగా మ్యాట్స్ ను కొనుగోలు చెసి, శనివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిరోజు యోగ చేయడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారు అని అలాగే యోగాలోని వివిధ రకాల ఆసనాలను పద్మాసనము, వక్రాసనము, సూర్య నమస్కారము, తడాసనము, ప్రాణాయామము ఆసనాలు చేయడం ద్వారా మన శరీరంలోని అవయవాలు చురుకుగా పనిచేస్తాయని యోగ ద్వారా మనసుపై ఏకాగ్రత పెట్టడం ద్వారా జ్ఞాపకశక్తి పెరిగి అభ్యసనం పట్ల చురుకుగా పాల్గొంటారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ విద్యార్థులకు అవగాహన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల జూపాక సుదర్శన్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ లో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం సర్టిఫికెట్ పొందారు.ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు మ్యారమాదేవి, భోగ నాగరాణి, బి స్వరూప , బి. లలిత బి. మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# యోగాతో ఎన్నో ఒత్తిళ్ల నుంచి ఉపశమనం

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

నిజ జీవితంలో మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురవుతున్నారని,యోగాతో వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలియజేశారు.ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం సిపి ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందితో మాట్లాడుతూ... అధికారులకు,సిబ్బందికి అందరికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడున్న సిబ్బంది అందరూ చాలా ఫిట్నెస్‌గా ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఫిట్నెస్‌ని కాపాడుకోవాలని అన్నారు.యోగా అనేది ఒక రోజుతో కాకుండా నిత్యం జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు.మనం చేసే ప్రతి పని మన కంట్రోల్‌లో ఉండాలని,ఆ సెల్ఫ్ కంట్రోల్ అనేది ఒక యోగ ద్వారా మాత్రమే వస్తుందన్నారు. మనకి మనపై కంట్రోల్ ఉన్నప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అధిగమించవచ్చని అన్నారు.భారతదేశ తత్వశాస్త్రం ప్రకారం ఎదుటివారిని జయించే ముందు మనలోని సమస్యలను, బలహీనతలను, భయాలను ముందుగా గెలవాలని అన్నారు. నిత్యం యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామన్నారు.ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్‌తో సహా పోలీస్ సిబ్బంది, అధికారులు యోగ సాధన చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్,స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పిసిఆర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ట్రాఫిక్ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామనమూర్తి,సిసి హరీష్,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఆర్ట్ఆఫ్‌లివింగ్ వాల్ ఆరనైజేషన్ వాలంటరీ ఓం ప్రకాష్,యోగా శిక్షకురాలు రాధిక, ప్రవీణ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువులో భాగంగా యోగ నేర్పిస్తున్న అక్షర ఉన్నత పాఠశాల

## పాఠశాలలో ఘనంగా యోగ దినోత్సవం

**.బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక యోగా ట్రేన్నర్ ద్వారా యోగాసనాలు చేపించి వాటి ప్రాముఖ్యత, యోగ చేయడం ద్వారా పొందే లాభాలను తెలియజేశారు. కరస్పాండెంట్ మారుతి ప్రత్యేకంగా విద్యార్థులతో మమేకమై యోగా ప్రాముఖ్యతను శరీరాన్ని అదుపులో ఉంచుకోవడానికి ఏకాగ్రతను పెంచుకోవడానికి ఉన్నత స్థానంలో ఎదగడానికి యోగ ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతిరోజు పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు యోగా శిక్షణ కూడా నేర్పిస్తున్నట్టు తెలిపారు. అన్ని సబ్జెక్టుల లో భాగంగా యోగాను కూడా పాఠశాలలో ఒక సబ్జెక్టుగా విద్యార్థిని విద్యార్థులకు బోధిస్తున్నట్టు వీలైనంత సమయం యోగ నేర్చుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు, చదువుతోపాటు, విద్యార్థుల జీవితంలో యోగ కూడా ఒక భాగం కావాలన్నదే తమ ధ్యేయమని యోగ ద్వారా విద్యార్థులు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడమే కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండటానికి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవన శైలిలో యోగాను భాగం చేసుకోవాలి

**ముత్తారం, ప్రభాతవార్త:**

ప్రతీ ఒక్కరూ వారి జీవన శైలిలో యోగాను భాగం చేసుకోవాలని ఎంఇఓ హరిప్రసాద్ సూచించారు. ముత్తారం కెజిబివిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ సురేష్, ఎంఇఓ హరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ఆంగ్ల అక్షరాలతో యోగా ఆకృతిని ఏర్పరిచారు. అనంతరం యోగసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ యోగాతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, శారరీకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంచేందుకు యోగా దోహద పడుతుందన్నారు.

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దాం

-కాంగ్రెస్ ప్రభుత్వ 420 మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లదాం

-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి ప్రభాతవార్త:





రానున్న స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు మండలం లోని రాజారాంపల్లి గ్రామంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన ధర్మపురి బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారుస్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చర్చించారు,ఆయా నేతలకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్ని ఉద్యమాలు, త్యాగాలు, దీక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర సాధన లో కష్టనష్టాలు,ఆటుపోట్లు, చేదు అనుభవాలను చూసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ. కొన్ని సందర్భాల్లో గతాన్ని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు వెళ్ళాలి.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలుపై ప్రజలతో చర్చించాలి.కొంత మంది బిఆర్ఎస్ పార్టీని వదిలి పోయారని వారిని ఎట్టి పరిస్థితుల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించే ప్రసక్తి లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొండ బద్దలు కొట్టినట్లు చెప్పడం జరిగింది.2001 కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీది మొదలుపెట్టిన రోజున పెద్దపెద్ద నాయకులు లేరు, మనల్ని చూసి అవహేళన చేశారు ,2001 లో స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు జెడ్పీ చైర్మన్లు, దాదాపు 20 మంది ఎంపిపి లు, 24 జెడ్పీటీసీలు, ఎంపిటిసి లు గెలిచినం, కాబట్టి ప్రజల అభిప్రాయాలను మేరకు ఎన్నికల ఫలితాలు ఉంటాయి, తప్పా నాయకులు అటుఇటు పోయింద్రు అనే ప్రభావం ఈ రోజుల్లో లేదు,పార్టీ మారినోల్లే ఇబ్బంది పడుతున్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశం చేసారు,ఈ కార్యక్రమంలో నియోజక వర్గాల బిఆర్ఎస్ నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ సభ్యులుపాల్గొన్నారు.

## ఎన్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



మానసిక, అనారోగ్య సమస్యలు అధిగమించడానికి యోగ సాధన సరైన మార్గమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేణు అన్నారు. శనివారం రోజున అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ వేణు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు దరిచేరుతున్నాయని వాటిని అధిగమించడానికి యోగ చేయాలని సూచించారు. ఆధునిక మానవ జీవితం కాలంతో పాటు వేగంగా ప్రయాణిస్తుంది కాబట్టి అనారోగ్యాలకు గురవుతున్నరని అందుకుగాను యోగ సాధన చేస్తే సమస్యలు నివారించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగ చేసినట్లయితే శారీరక ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. కళాశాల యోగ మాస్టర్ భాస్కర్ విద్యార్థులతో అధ్యాపకులచే పలు యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. తిరుపతి అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తెలంగాణ జాతి ఉద్యమా పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సారు 14వ వర్ధంతి నీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తుది శ్వాస వరకూ పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుకుడు సీపెల్లి శంకరయ్య ఎర్రోజు వెంకటాచారి తిప్పర్తి గౌరయ్య చారి పోలోజు శ్రీనివాస్ చారి కొత్త బ్రహ్మయ్య చారి సింహరాజు లక్ష్మీ ్మనారాయణ చారి ముల్కల శ్రీనివాస్ చారి గొల్లపల్లి పుల్లయ్య చారి మడప సత్యనారాయణ చారి కట్ట శ్రీకాంత్ చారి చొప్పదండి అరవింద చారి మడుపు రణధీర్ చారి తిప్పర్తి సత్యనారాయణ చారి మడప మనోజ్ చారి కొమ్ము రాంబాబు రావు హనుమంతరావు గోన చంద్రారెడ్డి కట్ట ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ప్రపంచ యోగ దినోత్సవం

ధర్మారం ప్రభాతవార్త:




ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులుతలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ధర్మారంహైస్కూల్లో దాదాపు 185మంది విద్యార్థులకు యోగ గురించి పిల్లలకి గంట పది నిమిషాలు యోగ అభ్యాసం నేర్పించి పిల్లల్లో ఎంతో ఉత్తేజ పరచడం జరిగింది. యోగ గురువు, మాత విద్యార్థులకు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగా అభ్యాసం గురించి ఈరోజు జరుపుకుంటున్న యోగ అభ్యాసం ప్రపంచమంతా తెలవాలి, యో అందరికీ ఉపయోగపడుతుంది.కాన్సెప్ట్ తో ఈరోజు ధర్మారంలో హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు, యోగాభ్యాసం నేర్పడం జరుగుతుంది. హై స్కూల్ హెచ్ఎం కోరిక మేరకు ఈరోజు నుంచి వారానికి రెండు సార్లు ఇదే హైస్కూల్లో పిల్లలకి యోగ అభ్యాసం క్లాసు చెప్పడానికి గురూజీ ఒప్పుకోవడం జరిగింది.గురువుని గురుమాతనిలయన్ క్లబ్ అధ్యక్షులు హైస్కూల్ హెచ్ఎం శ్రీలత, యోగ గురువుల ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రథమ ఉపాధ్యక్షురాలు శ్రీలత, మరియు యోగా గురువు జంగిల్ సుధాకర్, మాత జంగిల్ మంజుల, గురువులు విచ్చేసినారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కట్ట రమేష్ ఇప్పం మల్లేశం, నాడెం శ్రీనివాస్, అక్కనపల్లి చంద్రయ్య,స్కూల్ టీచర్ అంజయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దామెర జయలక్ష్మి ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సేల్స్ మేనేజర్ ముత్యపు రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో కరీంనగర్ కు చెందిన ఫార్చ్యూన్ మెడికేర్ ఆస్పత్రి వైద్యులు షుగర్ ,ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి రిపోర్టులను అందించారు. సుమారు 256 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్యులు సేవలందించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దామెర రాం సుధాకర్ రావు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా సమాజానికి ఏదైనా సేవ చేయాలని ఉద్దేశంతో ఇట్టి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజర్ గణేష్, బిజెపి నాయకులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, తిరుమందాస్ సత్యనారాయణ, కాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా బీర్ పూర్ ఘాట్ రోడ్డులో వృక్షాలు

-సంవత్సరాలు గడిచిన మరమత్తులకు నోచుకోని ఘాట్ రోడ్డు..

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని బీర్పూర్ సారంగాపూర్ మండలాలను కలిపే గుట్ట పైన ఉన్న ఘాట్ రోడ్డు ప్రక్కన పెరిగిన వృక్షాలు మూల మలుపులలో రోడ్డుపైకి వచ్చి ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకరికి ఒకరు కనిపించకుండా అడ్డుగా ఉండి ప్రమాదకరంగా మారాయని కాంగ్రెస్ యువ నాయకుడు అఖిల్ గౌడ్ తెలిారు. ఇప్పటికే ఒకటి రెండు సార్లు ఘాట్ రోడ్డుపై వెళ్లేప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక వాహనాలు ఢీకొట్టే ప్రమాదం నుంచి కొంచంలో తప్పించుకున్నట్టు అఖిల్ గౌడ్ తెలిపారు. కళ్ళ ముందు ప్రమాదం కనబడుతున్న ఎవరు కూడా పట్టించుకోవట్లేదని , అలాగే గుట్ట క్రింద తారు రోడ్డు ధ్వంసం అయిపోయి గుంతలు పడి సంవత్సరాలు గడుస్తోందని రోడ్డుపై వచ్చే వాహనదారులు, గుంతలు గమనించగా కింద పడిన సంఘటనలు జరుగుతున్నాయని , అదిలాబాద్, జగిత్యాల రెండు జిల్లాల మధ్య వాహనాల రాకపోకలు ఇదే రోడ్డు గుండ జరుగుతుంటాయి , వాహనాల రద్దీ కూడ ఎక్కువగ ఉంటుంది కావున మండలంలో ఈ సమస్య మీద ఆర్ అండ్ బి అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు దృష్టి దాల్చి వాహనదారులకు ఎటువంటి ప్రమాదం జరగకముందే పరిష్కరించాలని, తారు రోడ్డు కాంట్రాక్టర్లు సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని మండల యువత తరపున కోరుతున్నట్టు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అఖిల్ గౌడ్ తెలిపారు.

## పెండింగ్ కేసులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి

కోర్టు డ్యూటీ అధికారులతో సిపి సమీక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ కోర్టులలో కోర్టు డ్యూటీ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న వారితో సిపి గౌష్ ఆలం శనివారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులపై సమగ్రంగా సమీక్షి ంచారు. కేసు నమోదైనప్పటి నుండి సాక్షులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని సకాలంలో కోర్టుకు హాజరుపరచాలని ఆదేశించారు. కేసులలో నిందితులకు శిక్ష పడే శాతాన్ని పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా, డీడీ మరియు ఈపెట్టీ కేసుల పెండింగ్‌పై చర్చించి, వాటిని త్వరగా పరిష్కరించి పెండింగ్ సంఖ్యను తగ్గించాలని అధికారులకు స్పష్టం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బీ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు సరిలాల్, సంతోష్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.